జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?


మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 5 సంచిక 151 | హైదరాబాద్, మార్చి 24 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00


డొమెస్టిక్ మీటర్లపై యూనిట్ కు 40 నుంచి 50 పైసలు పెంపు



# తెలంగాణలో విద్యుత్ ఛార్జీల మోత

తెలంగాణలో విద్యుత్ ఛార్జీలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిస్కంల వినతి మేరకు కరెంటు ఛార్జీలను పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 14 శాతం విద్యుత్ ఛార్జీలను పెంచుతూ తెలంగాణ ఈఆర్సీ ఉత్తర్వులు జారీ చేసింది. డొమెస్టిక్ మీటర్లపై యూనిట్ కు 40 నుంచి 50 పైసల వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. అలాగే ఇతర కేటగిరీలపై యూనిట్ కు రూపాయి చొప్పున పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాగా.. రాష్ట్రంలో 19 శాతం మేర విద్యుత్ ఛార్జీల పెంపునకు అనుమతి కోరగా.. 14 శాతం మాత్రమే విద్యుత్ ఛార్జీలను పెంచుతూ తెలంగాణ ఈఆర్‌ఎసీ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. దీనిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంకా నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవేళ సీఎం కేసీఆర్ చార్జీల పెంపు కే మొగ్గ చూపితే రాష్ట్రంలో ఏప్రిల్ ఒకటి నుంచి కరెంటు ఛార్జీలు భారీగా పెరగనున్నాయి. దీనిపై ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది.

# వలసొచ్చి వల్లకాటికి..

## బుగ్గిపాలైన కూలీలు.. 11మంది సజీవ దహనం



బోయిగూడ, : బతుకుదెరువు కోసం పొట్ట చేతపట్టుకుని హైదరాబాద్‌కు వచ్చిన వలస కూలీల బతుకులు బుగ్గిపాలయ్యాయి. రాత్రింబవళ్లు రెక్కలు ముక్కలు చేసుకుని పొట్టపోసుకునే శ్రమ జీవులను అగ్నిప్రమాదం కాల్చి బూడిద చేసేసింది. సికింద్రాబాద్ బోయిగూడలో బుధవారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో గోదాంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగటంతో 11మంది కూలీలు సజీవ దహనమయ్యారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. అగ్నిప్రమాదంపై స్థానికులు ఇచ్చిన సమాచారంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది 8 ఫైరింజన్లతో తీవ్రంగా శ్రమించి మంటలను అతికష్టం మీద అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనతో బోయిగూడ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ప్రమాద ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ బోయిగూడ ఐడీహెచ్ కాలనీలోని శ్రవణ్ ట్రేడర్స్ స్క్రాప్ గోదాంలో బుధవారం తెల్లవారు జామున 4 గంటలకు ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఇందులో పనిచేస్తున్న 12మంది కార్మికులు మంగళవారం రాత్రి భోజనం చేసి నిద్రపోయారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో కార్మికులు గాడనిద్రలో ఉండగా గోదాంలో షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ముందుగా తుక్కుగోదాములో మంటలు చెలరేగి పైనున్న టింబర్ డిపోకు వ్యాపించాయి. డిపో నిండా కట్టెలు ఉండటంతో మంటలు వేగంగా గోదాం అంతా వ్యాపించాయి.స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి 5 ఫైరింజన్లు చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశాయి. అప్పటికే గోదాంలో ఉన్న గ్యాస్ సిలెండర్ పేలడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. స్క్రాప్ దుకాణానికి చెందిన గోదాం కావటంతో పేరుకుపోయిన వందల కిలోల చెత్త కారణంగా మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. దీం తో అదనంగా మరో మూడు ఫైరింజన్లు రప్పించిన అధికారులు తీవ్రంగా శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. 11 మంది కార్మికులు మృతి చెందా రు. మంటల్లో చిక్కుకున్న కార్మికులు ప్రాణాలను కాపాడుకునేందుకు తీ వ్రంగా శ్రమించినా.. ఒకరు మాత్రమే ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడగలిగారు. మిగిలిన 11మంది మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. మృతుల్లో కొందరు అగ్నికీలలకు ఆహుతి కాగా మరికొందరు దట్టమైన పొగలదాటికి ఊపిరాడక ప్రాణాలు విడిచారు. **(మిగతా 3లో..)**

# ప్రమాదంపై మోడీ, కేసీఆర్ సంతాపం..

## ఒక్కో కుటుంబానికి 5లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా

**తెలంగాణ రాష్ట్రం, సికింద్రాబాద్‌లోని బోయిగూడలో ఇవ్వాల తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్య, ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్, గవర్నర్ తమిళిసై, జనసేనాని పవన్ కళ్యాణ్, బిహార్ సీఎం నితీష్, పీసీసీ చీఫ్ రేవంత్, బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎయిర్ అంబులెన్స్‌లో 24వ తేదీ గురువారం వారి స్వస్థలాలకు మృతదేహాలు పంపించనున్నట్టు అధికారులు తెలిపారు.**





తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్‌లోని బోయిగూడలో ఇవ్వాల జరిగిన అగ్ని ప్రమాద ఘనటపై ప్రధాని నరేంద్రమోడీ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘోర అగ్నిప్రమాదంలో ప్రాణ నష్టం జరగడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన ప్రధాని పీఎఎన్ఆర్ఎఫ్ నిధినుంచి ఒక్కొక్కరికి రూ. లక్ష పరిహారం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధాని కార్యాలయం సంతాప ప్రకటనను విడుదల చేసింది. హైదరాబాద్ బోయిగూడలో జరిగిన ఘోర అదగ్ని ప్రమాదంలో ప్రాణ నష్టం జరగడం బాధాకరమని, ఈ దు:ఖ సమయంలో నేను మీతోనే ఉన్నాను. ఆపద కాలంలో నా ఆలోచనలు మీచుట్టే ఉన్నాయని ప్రధాని మోడీ ట్విట్టర్‌లో బాధిత కుటుంబాలకు భరోసానిచ్చారు.

**సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి.. రూ. 5లక్షల చొప్పున పరిహారం**

సికింద్రాబాద్ బోయిగూడ స్క్రాప్ గోడౌన్‌లో జరిగిన అగ్నిప్రమాదం పట్ల సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదంలో బీహార్ కార్మికులు మరణించడంపట్ల ఆయన సంతాపం తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన వారికి ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియోను సీఎం కేసీఆర్ ప్రకటించారు. ప్రమాదంలో మృతిచెందిన బీహార్ వలస కార్మికుల పార్థీవ దేహాలను వారివారి స్వస్థలాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎస్ సోమేష్‌కుమార్‌ను ఆదేశించారు.



## జర్నలిస్టుపై రష్యా క్రిమినల్ కేసు

ఉక్రెయిన్: ఉక్రెయిన్ పై గత నెల 24న రష్యా యుద్ధానికి దిగింది. ఇప్పటికే ఉక్రెయిన్ లోని అనేక సిటీలను రష్యా బలగాలు తమ చేతిలోకి తెచ్చుకున్నాయి. అయితే రాజధాని కీవ్ నగరాన్ని కూడా చుట్టుముట్టినప్పటికీ ఉక్రెయిన్ సైన్యం నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుండడంతో రష్యా సైన్యం లక్ష్యం నెరవేరడం లేదు. యుద్ధం మొదలుపెట్టిన సమయంలో తమ టార్గెట్ ఉక్రెయిన్ ను సైనిక రహితంగా చేయమేనని, తాము సైన్యం, సైనిక స్థావరాలపైనే దాడులు చేస్తామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. అయితే పోనుపోనూ ఉక్రెయిన్ లోని ఆస్పత్రులు, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్స్, అపార్ట్ మెంట్లపైనా రష్యా ఆర్మీ దాడులు చేస్తోందని, వందల వేల మంది సామాన్యుల ప్రాణాలను బలి తీసుకుంటోందని ఉక్రెయిన్ అధికారులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యాలోని సామాన్యులు మొదలు పౌర సంఘాలు, జర్నలిస్టులు కూడా స్వదేశం తీరును ఖండిస్తున్నారు. పుతిన్ కు వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నారు.

# 3 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం..

## ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



హైదరాబాద్ : మూడు కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యా, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా రావుల శ్రీధర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా మెట్టు శ్రీనివాస్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా మహమ్మద్ ఇంతియాజ్ ఇషాక్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.విద్యా, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన రావుల శ్రీధర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మెట్టు శ్రీనివాస్ ప్రగతి భవన్ లో సీఎం కేసీఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు

# నెహ్రూ వల్లే కశ్మీర్ సమస్య అంతర్జాతీయ స్థాయికి: నిర్మలా



ఢిల్లీ: మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వైఖరి వల్లే కశ్మీర్ సమస్యకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం లభించిందని విమర్శించారు కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారా మన్. భారత దేశానికి సంబంధిం చిన కశ్మీర్ సమస్య అంతర్జాతీయ అంశంగా మారకుండా ఉండాల్సిం దని ఆమె అభిప్రాయపడ్డారు. రాజ్యసభలో బుధవారం కశ్మీర్ అంశంపై నిర్మలా సీతారామన్ మాట్లాడారు. భారత్-పాక్ మధ్య మొదటి యుద్ధం జరిగిన తర్వాత, 1948 జనవరిలో కశ్మీర్ సమస్యపై జవహర్ లాల్ నెహ్రూ ఐక్యరాజ్య సమితి (ఐరాస)లో పిటిషన్ వేశారని, అప్పట్నుంచి ఇది అంతర్జాతీయ అంశంగా మారిందని నిర్మల అన్నారు. దీంతో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు ఐక్యరాజ్యసమితి ఒక కమిషన్ ఏర్పాటు చేసిందని ఆమె చెప్పారు. "నిజానికి ఇది భారత సమస్య. కానీ, అప్పటి ప్రధాని నెహ్రూ దీన్ని ఐరాస వరకు తీసుకెళ్లారు. ఈ సమస్య అక్కడి దాకా వెళ్లేందుకు బహుశా బ్రిటీష్ వాళ్లు ఇచ్చిన సలహాయే కారణం అయ్యుండొచ్చు. ఇప్పటికీ ఈ సమస్యను ఐరాసలో పాకిస్తాన్ వాడుకుంటోంది" అని నిర్మలా సీతారామన్ చెప్పు కొచ్చారు.


ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP : 88869 11944

TS : 76600 27678, 88860 90484

## డాక్టర్ సత్యనారాయణ కు సమ్మె నోటీసు

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్**



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 23 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఈ నెల 28, 29, న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ తో కలిసి బుధవారం అడ పిహెచ్ సి, డాక్టర్ సత్యనారాయణ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ విధానాలపై సంపద సృష్టి కర్త లైన కార్మికులు కర్షకులు, సమైక్యంగా పోరాడుతున్నారని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వచ్చిన 4 లేబర్ కోట్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసే చర్యలు నిలుపుదల చేయాలని, కార్మిక సంఘాలు ముక్తకంఠంతో నిర్వహిస్తున్నాయని అన్నారు. కోవిడ్ మహమ్మారి వల్ల ఉపాధి తీవ్రత దెబ్బతిని, ఆదాయాలు కోల్పోయిన ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ 7,500, ఇవ్వాలని కోరిన ఐక్య కార్మికోద్యమం డిమాండ్ అని, దీనిని ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని అన్నారు. కనీసం ప్రభుత్వ శాఖలలో ఖాళీలు కూడా భర్తీ చేయడం లేదని, మరోవైపు దేశంలో అసమానతలు తీవ్రంగా పెరిగాయని అన్నారు. దేశవ్యాప్త సమ్మె ద్వారా కోట్లాది కార్మికుల రణ నినాదాలు దేశమంతా ప్రతిఘటించాలని, మన రాష్ట్రంలో ప్రతి పల్లె, ప్రతి బస్తి, ప్రతి పరిశ్రమలలో సమ్మె గంటలు మ్రోగిద్దాం అన్నారు. సమ్మె సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల జిల్లా అధ్యక్షురాలు స్వరూప, అమరవాణి, ముంజం శ్రీనివాస్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్**
**మతోన్మాదంపై యువత పోరాడాలి**




ఆసిఫాబాద్ జిల్లా మార్చి 23 (ప్రజాపాలన, ప్రతినిధి):భగత్ సింగ్ పూర్తి తో మతోన్మాదంపై యువత పోరాటానికి సిద్ధం కావాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్టి కళాశాల హాస్టల్ లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 91వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సెమినార్ కి అధ్యక్షులుగా దుర్గం రాజ్ కుమార్, వ్యవహరించగా, ముఖ్యఅతిథిగా గోడిసెల కార్తీక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ భారతీయుల హృదయాలను ఉత్తేజపరిచిన విప్లవకారుడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు బ్రిటిష్ ప్రభుత్వం ఉరి శిక్ష అమలు చేసిందన్నారు.నిరంతర అధ్యయన శీలురైన ఆ విప్లవకారుల భావాలు, వారి రచనలు, జైలు ఖైదీలు సందేశాలు, వారి గురించి రాసిన స్మృతులు చదివితే సామ్రాజ్యవాద పాలన అంతం కావడంతోనే వారి లక్ష్యం పూర్తి కాలేదని అన్నారు. భగత్ సింగ్ ని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భగత్ సింగ్ ఒక వీరుడిగా ధైర్యసాహసాలకు మారుపేరుగా, తను గొప్ప నిరంతర అధ్యయనశీలి, మేధోశక్తి సంపన్నుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, హేమంత్, టీకానంద్,విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 23 ప్రజాపాలన, ప్రతినిధి) : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ తో కలిసి సమ్మెకు సంబంధించిన పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, రక్త తర్పణతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, కార్మిక సంఘాలతో సంప్రదించకుండానే, ఏకపక్షంగా 4 లేబర్ కోట్లు మారుస్తూ పార్లమెంట్ లో చట్టం చేసిందని, వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే సూత్రబద్ధ విధానానికి మంగళం పాడిందని, పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాల రాస్తోందని అన్నారు. కాంట్రాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెరిగి దోపిడీకి హద్దు లేకుండా పోయిందన్నారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోట్లతో అనాధలుగా మారనున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీల వర్కర్లు, ఉద్యోగ భద్రత కనీస వేతనాన్ని కి నోచుకునే పరిస్థితి లేదని, ఇండియన్ లేటర్ కాంగ్రెస్ ఐ ఎ టి సి కార్మిక సంక్షేమం కోసం గతంలో తీసిన తీర్మానాన్ని చిత్తుకాగితాలు గా మారిపోయాయని అన్నారు. కేంద్రప్రభుత్వం పెట్టుబడిదారి వర్గ రాజకీయాలను ప్రతిఘటించేందుకు సిద్ధం కావాలని, ఈ విధానాలను ఓడిస్తే నే కార్మిక వర్గానికి మేలు జరుగుతుందని, ప్రజలకు రక్షణ జరుగుతుందని,దేశ ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఈ నెల 28,29, న దేశవ్యాప్త సమ్మె ద్వారా కోట్లాది కార్మికుల నినాదాలు దేశమంతా ప్రతిధ్వనించడానికి, రాష్ట్రంలోని ప్రతి పల్లె, భస్తీ, పరిశ్రమలలో సమ్మె గంటలు మోగిందామని, సమ్మె సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వనిత, అంజలి, సువర్ణ, సరోజ, ధనలక్ష్మి, అమరవాణి, ముంజం ఆనంద్ కుమార్, రాజేందర్, అంగన్వాడీ, ఆశా, గ్రామపంచాయతీ, హమాలి, అవుట్సోర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## రుణ కిస్తులను సక్రమంగా చెల్లించాలి

**శివారెడ్డిపేట పిఎసిఎస్ చైర్మన్ మసనగారి ముత్యం రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 23 మార్చి ప్రజాపాలన : రుణ కిస్తులను సక్రమంగా చెల్లించాలని శివారెడ్డిపేట పిఎసిఎస్ చైర్మన్ మసనగారి ముత్యంరెడ్డి హితవు పలికారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2021-22 అర్ధ సంవత్సర ఆర్థిక నివేదిక మహాజన సభ శివారెడ్డిపేట పిఎసిఎస్ చైర్మన్ మసనగారి ముత్యం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ ఒకరి కోసం అందరు అందరి కోసం సంఘం అనే సూత్రాన్ని అనుసరించి ఆర్థిక సహకారాన్ని అందిపుచ్చుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం 1987లో సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టారని స్పష్టం చేశారు. తదనంతర కాలంలో ఒక్టే సంస్థ ద్వారా సభ్యులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను అందిస్తున్నామని వెల్లడించారు. ఈ సంఘం పరిధిలో 40 రెవెన్యూ గ్రామాలు మండల పరిధిలో విస్తరించి ఉన్నదని వివరించారు. 9 సెప్టెంబర్ 2021 నాటికి సభ్యుల సంఖ్య 11,584 మంది సభ్యులు ఉన్నారు. సభ్యత్వ సభ్యులు 5422 కాగా 6162 మంది ఇది తాత్కాలిక సభ్యులుగా కొనసాగుతున్నారు. మొత్తం ఆదాయం 59 కోట్ల 24 లక్షల 37వేల 706 రూపాయల 39 పైసలు. మొత్తం ఖర్చు 58 కోట్ల 44 లక్షల 42 వేల 614 రూపాయల 15 పైసలు. మిగులు నిధులు 79 లక్షల 95 వేల 92 రూపాయల 24 పైసలు. 1262 మంది సభ్యులు బంగారు నగలు తాకట్టు పెట్టి 7 కోట్ల 2 లక్షల 73 వేల రూపాయలు రుణం తీసుకున్నారు. 2502 మంది సభ్యులు 15 కోట్ల 33 లక్షల 38 వేల రూపాయలు, దీర్ఘకాలిక అప్పులు 19 కోట్ల 10 లక్షల 20 వేలు రూపాయలు, 10వేల 60 మంది సభ్యులు సేవింగ్ చేసుకున్న నిధులు ఒక కోటి 8 లక్షల 41 వేల రూపాయలు, 296 మంది సభ్యులు ఫిక్స్ డ్ డిపాజిట్ చేసిన నిధులు 2 కోట్ల 68 లక్షల 24 వేల రూపాయలు, ఎన్ ఎఫ్ ఎస్ అప్పులు ఒక కోటి 73 లక్షల 45 వేల రూపాయలు. ఈ సమావేశంలో శివారెడ్డి పేట్ పిఎసిఎస్ చైర్మన్ గడ్డమీది పాండు ముదిరాజ్ శివారెడ్డిపేట్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల రమేష్ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

## పార్స్ పీలేరు మండల అధ్యక్షులుగా జి. ప్రభాకర్ రాజు



మార్చి, 23 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) పీలేరు మండల అధ్యక్షులుగా జి. ప్రభాకర్ రాజు నియమితులయ్యారు. ఈ మేరకు పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు బొప్పారబోయని చిన్న రెడ్డప్ప, జి. ప్రభాకర్ రాజు ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. జి. ప్రభాకర్ రాజు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ మైదుకూరు నియోజికవర్గ రైతు సంఘం అధ్యక్షులుగా కొత్త పక్కివాండ్ల జబ్బార్



మార్చి, 23 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) కొత్త పక్కివాండ్ల జబ్బార్ మైదుకూరు నియోజికవర్గ రైతు సంఘం అధ్యక్షులు గా నియమితులయ్యారు. ఈ మేరకు మైదుకూరు నియోజకవర్గం అధ్యక్షులు గాలిసాహెబ్ గారి మహబూబ్ షరీఫ్, కొత్త పక్కివాండ్ల జబ్బార్ ను మైదుకూరు నియోజికవర్గం రైతు సంఘం అధ్యక్షులు గా నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు కొత్త పక్కివాండ్ల జబ్బార్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ పీలేరు మండల కార్యదర్శిగా వి. కృష్ణయ్య



మార్చి, 23 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) పీలేరు మండల కార్యదర్శిగా వి. కృష్ణయ్య నియమితులయ్యారు. ఈ మేరకు పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు బొప్పారబోయని చిన్న రెడ్డప్ప, వి. కృష్ణయ్యను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు వి. కృష్ణయ్య నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న తెలంగాణ ఉద్యమ కెరటం వశపాక నర్సింహా స్వామి...



వర్ధన్నపేట(ప్రజాపాలన ప్రతినిధి) : ప్రముఖ సమాజ సేవకుడు, బహుజన వాది, వర్ధన్నపేట ఎం ఎల్ ఏ గా పోటీ చేసిన వశపాక నర్సింహా స్వామి పుట్టినరోజు సందర్భంగా బహుజనవాదులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.వశపాక జానమ్మ ఎల్లయ్య ల ప్రథమ పుత్రుడు అయ్యిన వశపాక నర్సింహా స్వామి 23.మార్చ్ 1982 లో గ్రామం తిరుమలాయపల్లి మండలం రాయపర్తి జిల్లా వరంగల్ నందు జన్మించారు. ప్రాథమిక విద్య గ్రామములోనే పూర్తి చేసి 8,9,10 తరగతులు పర్వతగిరి మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ లో చదువుకొని ఇంటర్మీడియట్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల స్టేషన్ ఘనపూర్ లో చదువుకొని, కాకతీయ డిగ్రీ కళాశాలో బిఎస్సీ హన్మకొండ లో జరిగింది హైదరాబాద్ లోని శ్రీవేంకటేశ్వర ఫార్మసీ కాలేజీ లో డి ఫార్మసీ చదువుతున్న క్రమంలో లంగర్ హౌస్ లోని స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్లో చదువుతున్న క్రమంలో పేద విద్యార్థులు పడుతున్న బాధలు చూసి విద్యార్థి నాయకునిగా అనేక పోరాటాలు చేశారు. అప్పటి రోజుల్లో ఇంజనీరింగ్ విద్యార్థులకు డిటెన్షన్ సిస్టమ్ ఉండేది దానిపై పోరాటాలు చేసి అనేక మంది విద్యార్థులను నాయకులుగా తయారు చేశారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో కార్మిక సంఘనాయకులుగా తెలంగాణ ఉద్యమంలో అనేక సార్లు పోలీసులు అరెస్ట్ చేసి లాఠీ దెబ్బలు సైతం తిన్నారు. రాష్ట్రము ఏర్పడే వరకు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎస్సీ నియోజకవర్గం నుండి బిఎల్ఎఫ్ ఎమ్మెల్యే గా పోటీచేసినారు నిరంతం బహుజనులకు రాజ్యాధికారం కోసం పోరాటాలు చేస్తున్న నాయకుడు వశపాక నర్సింహా స్వామి.ఆయన పుట్టినరోజు సందర్భంగా పలువురు బహుజన నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## యాదాద్రిలో మహాకుంభాభిషేక మహోత్సవాలు

యాదాద్రి: యాదాద్రి క్షేత్రంలో సప్తాహ్నిక పంచకుండాత్మక సహిత మహాకుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రధానాలయంలో అర్చకులు షోడశ కలశాభిషేకం వైభవంగా నిర్వహించారు. మూడోరోజు ఉదయం 9గంటలకు బాలాలయంలో చతుర్వేద, పురాణ, ఇతిహాస, శ్రీభాష్య, భగవద్విషయ పఠనం నిర్వహించారు. శ్రీయాదాద్రి క్షేత్ర మహత్యం, దివ్య ప్రబంధం తదితర వేద విన్నప పఠనాలు చేశారు. యాగశాలలో చతుస్థానార్చనలు, ద్వారతోరణ ధ్వజ కుంభారాధనలు, మూలమంత్ర, మూర్తిమంత్ర హవనాలు సంప్రదాయ రీతిలో కొనసాగాయి. శ్రీవైష్ణవ దివ్య దేవాలయాల పునర్నిర్మాణ, ప్రతిష్ఠాపన పూజాపర్వాల సమయంలో ప్రతిష్ఠించే విగ్రహాలకు ఒక్కోరోజు, ఒక్కో రీతిలో అభిషేకం, అర్చనలు, ఆదివాస పూజలు నిర్వహిస్తారు.

## నర్సరీలలో లక్ష్యం మేరకు మొక్కలు సిద్ధం చేయాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 23 మార్చి ప్రజా పాలన : తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటేందుకు అవసరమైన మొక్కల పెంపకంలో నర్సరీల నిర్వహణ సక్రమంగా చేపట్టి లక్ష్యం మేరకు మొక్కలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల ఎంపీడీఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో హరితహారం నర్సరీల నిర్వహణపై ఎంపీడీఓ, ఎంపీవో లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, హరితహారం లో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలన్నారు. ఇప్పటి వరకు మొలకేత్తని మొక్కల స్థానంలో నారు తెప్పించి ఖాళీ బాగులలో విత్తాలన్నారు. ఎంపీడీఓలు ప్రతిరోజు క్షేత్ర స్థాయిలో పర్యటించి నర్సరీలను పరిశీలించాలని సూచించారు. గ్రామ కార్యదర్శులు, వన సేవకులతో సమావేశాలు నిర్వహించి నర్సరీలను సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మొక్కలను సంరక్షించేందుకు ప్రతి రోజు మొక్కలకు నీరు పెట్టాలని, నర్సరీలకు గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహించు పనులకు కూలిలను అధిక సంఖ్యలో హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి కనీసం 50 నుండి 100 మంది ఉపాధి కూలిలను నియమించి పనులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అన్ని మండలాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టెందుకు ఎంపీడీఓలకు మెటీరియల్ కంపోనెంట్ క్రింద మంజూరు అయిన నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు. ఉపాధి హామీలో వంద రోజులు పని పూర్తి చేసుకున్న కుటుంబాలలోని అర్హులైన వారికి ప్రభుత్వం ఉన్నతి పథకం ద్వారా ప్రత్యేక శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించుటకు నిర్ణంచడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క మండలం నుండి కనీసం 10 మందిని ఎంపిక చేయాలని ఎంపీడీఓలను ఆదేశించారు. శిక్షణలో భాగంగా ఉచిత వసతి, భోజన సదుపాయంతో పాటు ప్రతి రోజు రూ. 245/- స్టయిఫండ్ చెల్లించడం జరుగుతుందన్నారు. అర్హులైన వరి ఎంపిక కొరకు ఎంపీడీఓలు క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డి ఆర్ డి ఓ కృష్ణన్, డీపీవో మల్లారెడ్డి, అడిషనల్ పి. డి. స్టేఫిన్ అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ పథకాన్ని రైతులు సద్వినియోగ పరుచుకోవాలి

**వ్యవసాయ శాఖ అధికారి అబ్బూరి శరత్ బాబు**



బోనకల్, మార్చి 23 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారి అబ్బూరి శరత్ బాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ఇప్పటి నుంచి అకౌంట్ నెంబర్ ఆధారంగా కాకుండా ఆధార్ నెంబర్ ని ఆధారంగా చేసుకొని రైతుల ఖాతాలలోకి జమ చేస్తారు కావున ఇప్పటి నుండి రైతులు ఏవరైతే ఆధార్ నెంబర్ ని తమ బ్యాంక్ అకౌంట్ తో లింక్ చేసుకుంటారో వాళ్లకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం పిఎమ్ కిసాన్ పథకం యొక్క డబ్బులు వారి ఖాతాలలోకి జమ అవుతాయని, లేని యెడల డబ్బులు జమ చెయ్యరని, రైతు సోదరులు ఎవరైతే ఆధార్ కార్డ్ నెంబర్ ని బ్యాంక్ అకౌంట్ తో అనుసంధానం చేసుకొనే వారు ఈ నెల 30 లోగ చేసుకోవాలని మండలంలో ఉన్న రైతులకు తెలియపరిచారు.

## భగత్ సింగ్ కలలుగన్న సమాజం కోసం పయనించాలి: రావినూతల డివైఎఫ్ఐ గ్రామ కమిటీ



బోనకల్, మార్చి 23 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామం పడమర తండాలోడివైఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నాయకులు భగత్ సింగ్ కలలుగన్న సమసమాజం కోసం విప్లవమార్గంలో పయనించాలని ఈ దేహం ముక్కలైనా ఈదేశాన్ని ముక్కలు కానివ్వమని మతసామరస్యం వర్ధిల్లాలని, హక్కుల కోసం పోరాడటమే భగత్ సింగ్ కు ఇచ్చే ఘన నివాళి అని నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జోయిన బోయిన గురవయ్య, ధరావత్ హరి, భానోత్ గోపి, ధరావత్, నరేష్, దరావత్ జగన్, గండు సైదులు, ధరావత్ క్రిష్ణ, గుగులోతు. సైదులు, భాణోతు దుర్గ, ధరావతు సాదు, భానోత్ సేవ్య, తదితరులు పాల్గొన్నారు.

# వలసొచ్చి వల్లకాటికి..

(మొదటి పేజీ తరువాయి)

**మృతులంతా బీహార్ వలసకూలీలే..**

బోయిగూడ అగ్నిప్రమాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారంతా బీహార్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన వలస కూలీలేనని తెలుస్తోంది. మృతులంతా బీహార్ రాష్ట్రంలోని చప్రా జిల్లాకు చెందిన వారు. ప్రమాద ఘటనలో 11 మంది కూలీల మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయి మాంసం ముద్దలుగా మిగిలాయి. రోజంతా కష్టపడి%ా% రేపటి మీద ఆశతో అలసి పోయి మంగళవారం రాత్రి నిద్రించిన వాళ్లకు మంగళవారం రాత్రే ఆఖరి రాత్రి అయింది. పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వటం కోసం ఎండనక, వాననక కష్టపడి జీవిస్తున్న కార్మికులు, వారి పిల్లలు అగ్నిప్రమాదంలో కాలి బూడిదయ్యారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు ప్రాణాలు కోల్పోయిన వారిలో బిట్టు (23), సికిందర్ (40), దినేష్ (35), దామోదర్ (27), చింటు (17), సికిందర్ (35), రాజేష్ (25), రాజు (25), దీపక్ (26), పంకజ్ (26), గోలు (25)గా గుర్తించారు. ప్రమాద ఘటన నుంచి బయటపడిన ప్రేమ్ అనే యువకుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

**మృతులంతా 30ఏళ్లలోపు వారే**

మృతులంతా 30 ఏళ్లలోపు వారే కావటంతో వారిపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డున పడ్డాయి. పది రోజులలో ఇంటికి వస్తామని బిహార్‌లోని తమ కుటుంబ సభ్యులకు చెప్పి అంతలోనే తిరిగిరాని లోకాలకు వెళ్లారు. మృతిచెందిన కూలీలంతా రెండేళ్లుగా ప్రమాదం జరిగిన గోదాంలో పని చేస్తున్నారు. వీరిలో కొంతమందికి వివాహం కాగా మరికొంతమంది అవివాహితులు కూడా ఉన్నారు. ప్రాణాలు విడిచిన కార్మికులంతా నెలకు రూ. 12 వేల జీతానికి పని చేస్తున్నారు.

**ఎంట్రీ, ఎగ్జిట్ ఒక్కటే కావటంతో పెరిగిన ప్రమాద తీవ్రత**

బోయిగూడలో అగ్నిప్రమాదం చోటుచేసుకున్న శ్రవణ్ ట్రేడర్స్ స్క్రాప్ గోదాంకు ఎంట్రీ, ఎగ్జిట్ ద్వారాలు వేర్వేరుగా లేకపోవటంతో ప్రమాద ఘటనలో పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం జరిగినట్లుగా తెలుస్తోంది. గోదాం విస్తీర్ణం సుమారు వెయ్యి గజాలలో ఉన్నప్పటికీ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒక్కటే ద్వారం ఉంది. బుధవారం తెల్లవారు జామున షార్ట్ సర్క్యూట్ కారణంగా ముందుగా ప్రవేశ ద్వారం వద్దనే మంటలు చెలరేగటంతో కార్మికులకు తప్పించుకునే మార్గం లేకపోయింది. దీంతో పెద్ద సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. మరోవైపు గోదాంలో పెద్ద ఎత్తున ఉన్న సీసాలు, ఇతర ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ వస్తువులకు మంటలు అంటుకోవటంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది.

**గోదాంకు ఎలాంటి అనుమతులు లేవు**

అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న షెడ్డుకు ఫైర్ విభాగం నుండి ఎలాంటి అనుమతులు లేవని అధికారులు గుర్తించారు. దీనికి తోడు లోపలి భాగంలో ఎలాంటి అగ్ని ప్రమాద రక్షణ చర్యలు లేవు. జీచహెచ్ఎంసీ, కార్మిక విభాగాల నుండి కూడా ఎలాంటి అనుమతులు లేవని తెలిసింది. గాంధీ నగర్ పోలీసులు గోదాం యజమాని సంపత్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

**గవర్నర్ తమిళిసై సంతాపం**

సికింద్రాబాద్ బోయిగూడలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో పలువురు బీహార్ కార్మికులు తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం అని గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాజ్‌భవన్ అధికారులతో మాట్లాడిన గవర్నర్ తీవ్ర విచారం వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

**ప్రమాద స్థలికి సీఎస్ సోమేష్**

సికింద్రాబాద్ బోయిగూడలో అగ్నిప్రమాదం జరిగిన స్క్రాప్ గోడౌన్ ప్రాంతానికి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ హుటాహుటిన చేరుకున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో జరుగుతున్న సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. అగ్నిమాపక, జీహెచ్ఎంసీ, ఈవీడిఎం బృందాలు చేపడుతున్న అగ్నిమాపక నివారణ చర్యలను పరిశీఇలంచారు. ఈ ప్రమాదం జరిగిన నేపథ్యాన్ని పోలీసు, అగ్నిమాపక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటన జరగడం అత్యంత విచారకరమని, ఇటువంటి ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. మృతదేహాలను ప్రభుత్వమే వారివారి స్వస్థలాలకు పంపిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్కడినుంచి నేరుగా గాంధీ ఆస్పత్రికి చేరుకొని మార్చురిలో ఉన్న మృతదేహాలను పరిశీలించారు. గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి వెంటనే పోస్టు మార్టం నిర్వహించాలని ఆదేశించారు. గుర్తుపట్టకుండా ఉన్న మృతదేహాలను డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి గుర్తించాలన్నారు. ఈ ప్రమాద సంఘటనలో గాయాలతో బైటపడిన వ్యక్తికి అత్యంత మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని వైద్యులను ఆదేశించారు.

**సత్వరమే స్పందించిన తెలంగాణ ప్రభుత్వం**

బోయిగూడ స్క్రాప్ గోడౌన్ ఘోర అగ్నిప్రమాదంలో 11 మంది బీహార్ కార్మికులు సజీవ దహనమైన దారుణ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీస్, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగారు. సహాయక చర్యల్లో పాల్గొని మంటలను అదుపుచేసి క్షతగాత్రులను రక్షించేందుకు కృషి చేశారు. ప్రమాదంలో 11 మంది మృతిచెందారని తెలుసుకున్న వెంటనే సీఎం కేసీఆర్ ఒక్కో కుటుంబానికి రూ. 5లక్షల పరిహారం ప్రకటించారు. వారిని గుర్తించేందుకు, ప్రమాద ప్రాంతంలో సహాయ చర్యలకు సీఎస్ సోమేష్‌కుమార్‌తోపాటు, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను వెళ్లాలని ఆదేశించారు. మృతదేహాలను వారివారి స్వస్థలాలకు పంపించేందుకు ప్రభుత్వమే చొరవ తీసుకుంది. ఇందుకు రెండు ప్రత్యేక విమానాల్లో బుధవారం 6 మృతదేహాలను, గురువారంనాడు మరో 5 మృతదేహాలను తరలించాలని నిర్ణయించింది.

## చంద్రబాబునాయుడుని కలిసిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు



తూర్పు గోదావరి (గోకవరం ప్రజా పాలన ప్రతినిధి) మార్చి 23: జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన అడబాల వెంకటేశ్వరరావు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులుగా నియమితులై యువతకు నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడుతూ నిన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర తెలుగు యువత కమిటీ సమావేశంలో లో పాల్గొన్నారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారిని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం చంద్రబాబు వెంకటేశ్వర రావు తో మాట్లాడుతూ యువతను మరియు నిరుద్యోగుల కు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై పోరాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషిచేసి పార్టీ పటిష్టతకు మరింత పనిచేయాలని వెంకటేశ్వరరావుకు చెప్పారు. సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారిని ఎమ్మెల్యేగా మంత్రిగా జ్యోతుల నెహ్రూ గాని కాకినాడ పార్లమెంట్ సభ్యులుగా జ్యోతుల నవీన్ గారిని అఖండ మెజార్టీతో గెలిపించి కోవడానికి యువతను కలుపుకుని ముందుకు సాగుతామని అన్నారు.

## జాతీయ సాంస్కృతిక మహోత్సవం కు పటిష్ట పోలీసు బందోబస్తు




రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి:రాజమహేంద్రవరం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరుగు జాతీయ సాంస్కృతిక మహోత్సవం జరుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్ మరియు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు, అలాగే వివిధ ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో సందర్శకులు వచ్చే అవకాశాలు ఉన్నందున. బుధవారం అర్బన్ జిల్లా ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి, కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ సి.హరి కిరణ్ ఐఏఎస్, సబ్ కలెక్టర్ శ్రీమతి యస్.ఇలాకియ్యా, ఐఏఎస్., మునిసిపల్ కమిషనర్ ఎమ్.అభిషిక్త్ కిషోర్, ఐఏఎస్., మరియు ఇతర ప్రభుత్వ శాఖ ఉన్నతాధికారులు అందరూ కలసి జిల్లా పోలీస్ కార్యాలయం లో ఉన్న హెలీప్యాడ్ ను మరియు ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో (సభా స్థలాన్ని) పరిశీలించి, వచ్చే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మరియు నగరంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా పటిష్ట పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయు నిమిత్తం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# మున్సిపాల్టీల్లో బీపాస్

అదిలాబాద్, మార్చి 23, :మున్సిపాలిటీల్లో లెక్కనే గ్రామ పంచాయతీల్లోనూ టీఎస్ బీపాస్(తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ అసెస్మెంట్ సర్టిఫికెషన్) అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ రూరల్ డెవలప్?మెంట్ డిపార్ట్?మెంట్ జీవో నంబర్ 52 విడుదల చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలతో పాటు గ్రామ పంచాయతీల్లోనూ కామన్ బిల్డింగ్ రూల్స్ అమలవుతాయని పేర్కొంది. తద్వారా గ్రామాల్లో అక్రమ నిర్మాణాలకు బ్రేక్ పడుతుందని స్పష్టం చేసింది. వచ్చే నెల నుంచే ఈ కొత్త విధానాన్ని అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతం గ్రామపంచాయతీల్లో ఈ?పంచాయతీ ద్వారా బిల్డింగ్ పర్మిషన్లు ఇస్తున్నారు. సంబంధిత డాక్యుమెంట్లతో పంచాయతీ సెక్రటరీలకు అప్లై చేసుకుంటే వారు పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తున్నారు. 300 గజాల వరకు పంచాయతీ పరిధిలోనే పర్మిషన్లు ఇస్తున్నారు. అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు చేపడితే జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ) ద్వారా మంజూరు చేస్తున్నారు. గ్రామాల్లో చాలావరకు 300 గజాలలోపే నిర్మాణాలు జరుగుతున్నాయి.ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీల్లో టీఎస్ బీపాస్ ద్వారా బిల్డింగ్ పర్మిషన్లు జారీ చేస్తున్నారు. బిల్డింగ్ ప్లాన్?తో పాటు సంబంధిత డాక్యుమెంట్లు జతచేసి మీసేవలో అప్లై చేసుకోవాలి. రెవెన్యూ, మున్సిపల్ ఆఫీసర్లు వాటిని పరిశీలించి అన్నీ సక్రమంగా ఉంటే పర్మిషన్లు ఇస్తున్నారు. 21 రోజుల్లోగా పర్మిషన్ ఇవ్వకపోతే.. అనుమతిచ్చినట్టే భావించి బిల్డింగ్ కట్టుకోవచ్చు. ఇకపై ఈ సిస్టమ్ గ్రామ పంచాయతీల్లోనూ అమలు కానుంది. దీనికి అనుగుణంగా సాఫ్ట్?వేర్ తయారు చేస్తున్నారు.టీఎస్ బీపాస్?లో వచ్చే అప్లికేషన్లను వివిధ శాఖల ఆఫీసర్లు పరిశీలించాల్సి ఉంటుంది. ముఖ్యంగా మండలానికి ఒకరిద్దరు ఆర్ఐలు మాత్రమే ఉన్నారు. ఇప్పటికే వారు పనిభారంతో పరేషాన్ అవుతున్నారు. ఇతర డిపార్ట్?మెంట్లలోనూ అదే పరిస్థితి. సదరు ఆఫీసర్లు టీఎస్ బీపాస్ అప్లికేషన్లను సకాలంలో పరిశీలించడం అనుమానమే. రిజిస్ట్రేషన్లు, టీఎస్ బీపాస్ చార్జీల రూపంలో వేలల్లో భారం పడనుంది. ఇప్పటికే మున్సిపాలిటీల్లో పలు రకాల డాక్యుమెంట్లు లేవని అప్లికేషన్లను తిరస్కరిస్తున్నారు. చార్జీలను కూడా వాపస్ ఇవ్వడం లేదు. దీంతో గ్రామాల్లో టీఎస్ బీపాస్ అమలు వల్ల పలు ఇబ్బందులు తలెత్తుతాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీల్లో టీఎస్ బీపాస్ అమలుతో ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవు.మున్సిపాలిటీల్లో అయితే ల్యాండ్ రిజిస్ట్రేషన్, బిల్డింగ్ ప్లాన్ డాక్యుమెంట్లు, ఫైర్, ఇరిగేషన్, ఆర్అండ్?బీ, ఎలక్ట్రిసిటీ డిపార్ట్?మెంట్ల నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్?వోసీ) తప్పనిసరి. ఇకమీదట పంచాయతీల్లో ఇండ్లు కట్టుకోవాలన్నా ఈ డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుంది. గ్రామాల్లో చాలావరకు ల్యాండ్ రిజిస్ట్రేషన్లు చేసుకోరు. నేటికీ సాదాబైనామాలపైనే భూముల క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. తాతలు తండ్రుల కాలంలో కొన్న భూములకు ఎలాంటి డాక్యుమెంట్లు లేవు. వారసత్వంగా వచ్చిన భూములకు సైతం పట్టాలు, రిజిస్ట్రేషన్లు లేవు. ఇప్పుడు వాటికి రిజిస్ట్రేషన్లు చేసుకోవాలంటే ఇబ్బందులు తలెత్తున్నాయి.

# కనిపించని సంక్షేమం..!

నల్గొండ, మార్చి 23, : సౌకర్యాలు నాస్తి.. సమస్యలు జాస్తి..అన్నట్టుగా ఉంది బీసీ హాస్టళ్లల్లో విద్యార్థుల పరిస్థితి. తాగేందుకు నీళ్లుండవు.. రాత్రయితే వెలుగుండదు.. పరిసరాల్లో దోమల మోత.. ఇదీ హాస్టళ్లలో పరిశుభ్రత పరిస్థితి. పుస్తకాలకు దిక్కులేదు.. యూనిఫాంకు గతిలేదు. ముద్దకట్టిన అన్నం పెడుతున్నారు. కిటికీలకు తలుపుల్లేక రాత్రివేళల్లో దోమల బెడతతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు.నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 74 ప్రభుత్వ వసతి గృహాలు ఉన్నాయి. 46 సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో 2232 మంది, 28 బీసీ హాస్టళ్లలో 1472 మంది 1-10 తరగతుల విద్యార్థులు ఉన్నారు. అయితే, దాదాపు అన్ని వసతి గృహాల్లోనూ కనీస వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పర్యవేక్షణ లేక.. మోను అమలుకాక.. సౌకర్యాలకు నోచుకోక విద్యార్థులంతా అల్లాడిపోతున్నారు. దుప్పట్లు కూడా పంపిణీ చేయకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. విద్యా సంవత్సరం పూర్తికావొస్తున్నా విద్యార్థులకు యూనిఫాం.. నోట్ పుస్తకాలు అందకపోవడంతో చదువులు కూడా సాగడం లేదు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఉన్న ప్రభుత్వ వెనుకబడిన బాలుర వసతి గృహంలోని భవనాల కిటికీలకు తలుపులు కూడా లేవు. ఇదే పరిస్థితి అన్ని హాస్టళ్లలోనూ నెలకొంది.అందని బెడ్‌షీట్లు.. పుస్తకాలుఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల విద్యార్థులకు కప్పుకోవడానికి దుప్పట్లు వచ్చినా.. కింద పరుచుకోవడానికి కార్పెట్లు రాలేదు. ఒక దుప్పటిని ఇద్దరు, ముగ్గురు విద్యార్థులు కప్పుకుంటున్నారు. జిల్లాలో చాలా వసతి గృహాల్లోనూ ఇంతవరకు ఒక్కటంటే ఒక్క పుస్తకమూ అందలేదు. పుస్తకాలు లేక ఖాళీ బ్యాగులతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు నాలుగు జతల యూనిఫాం పంపిణీ చేయాల్సి ఉంది. ఒక్క ఎస్సీ హాస్టళ్లలో తప్ప మిగతా హాస్టళ్లలో యూనిఫాం అందలేదు.నిబంధనల మేరకు ప్రతినెలా ప్రభుత్వ వైద్యులు సమీప వసతి గృహాలకు వెళ్లి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలి. కానీ చాలా హాస్టళ్లలో విద్యార్థులకు వైద్యులు వస్తారనే సమాచారం కూడా తెలియదు. జిల్లా కేంద్రంలోని హాస్టళ్లకే వైద్యులు వెళ్లడం లేదంటే.. ఇక మారుమాల గ్రామాల్లో ఉన్న వసతి గృహాల పరిస్థితి ఎలా ఉంటోందో అర్థం చేసుకోవచ్చు.బీసీ హాస్టళ్లకు సంబంధించి క్లాత్ విడతల వారీగా జిల్లాకు చేరుతోంది. వచ్చినది వచ్చినట్టుగా కుట్టడానికి పంపాం. ఈ నెలాఖరు నాటికి యూనిఫాం అందజేస్తాం. నోట్ పుస్తకాలకు మరోవారం పట్టొచ్చు. ప్రయివేట్ బిల్డింగులకు మెష్ (వల) కొట్టించలేదు. అయితే ప్రతి గదిలోనూ దోమల కాయిన్స్, లిక్విడ్ ఉంచేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ, జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్, షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి, త్రిపురనేని రామస్వామి చౌదరి, రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన


సంపాదకీయం

గురువారం 24, మార్చి 2022

## పాత కాపులకే పట్టం

అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలొచ్చిన పది రోజులకు ఎట్టకేలకు అన్నిచోట్లా ముఖ్య మంత్రుల ఎంపిక ప్రహసనం ముగిసింది. పంజాబ్‌లో తొలిసారి అధికారంలోకి వచ్చిన 'ఆమ్ ఆద్మీ పార్టీ' (ఆప్)ని మినహాయిస్తే, మిగతా 4 రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కొత్తవే కానీ సారథులు పాతవాళ్ళే. ఆ నాలుగు రాష్ట్రాల్లోనూ అధికారం నిలుపుకొన్న బీజేపీ చిత్రంగా పాత కాపులపైనే మళ్ళీ భరోసా పెట్టింది. పార్టీలోనూ, బయటా తిరుగులేని యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని యూపీ సంగతి వేరు. ఆ ఒక్కటీ అటుంచితే, అసమ్మతుల మొదలు అధికారం కోసం పోటీ దాకా అనేకం ఉన్న రాష్ట్రాల్లోనూ పాత సారథులకే బీజేపీ జై కొట్టడం గమనార్హం. మణిపూర్‌లో బీరేన్ సింగ్ ఇప్పటికే ప్రమాణ స్వీకారం చేయగా, మరో 3 రాష్ట్రాల్లో ఈ వారంలోనే ప్రమాణ స్వీకారోత్సవాల హంగామా. పదిరోజుల ఊహాగానాల తర్వాత ఉత్తరాఖండ్‌లో... సొంత సీటులో ఓటమి పాలైన పుష్కర్ సింగ్ ధామీనే మళ్ళీ సీఎంగా పార్టీ ఎంపిక చేయడంతో ఇప్పుడు చర్చంతా ఈ పాత కాపుల విజయసూత్రాల చుట్టూ నడుస్తోంది. 70 స్థానాల ఉత్తరాఖండ్‌లో 47 సీట్లు గెలిచి, బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకుంది. ఆ రాష్ట్రంలో వరుసగా రెండోసారి అధికారం దక్కించుకున్న తొలి పార్టీ అనే ఘనత దక్కించుకుంది. అయితే, పోటీ చేసిన ఖటీమా నియోజకవర్గం నుంచి సీఎం ధామీ ఓడిపోవడం పార్టీకి పెద్ద షాక్. ధామీ ఓడారు గనక ఆ పదవి తమకు దక్కుతుందని ఇతర సీనియర్లు ఆశపడ్డారు. రకరకాల పేర్లు వినవచ్చాయి. పరిశీలకులుగా అధిష్ఠానం పంపిన మంత్రుల సమక్షంలో మంగళవారం ఆ ఊహాగానాలకు తెర పడింది. ౖ45 ఏళ్ళ దామీకే మళ్ళీ సీఎం పీఠం లభించింది. ఈ ఎన్నికలకు ఆరేడు నెలల ముందు వివిధ రాష్ట్రాల్లో సీఎంలను పేక ముక్కలలా మార్చారన్న అపకీర్తి బీజేపీ మూటగట్టుకుంది. ఆ అప్రతిష్ఠకు భిన్నంగా ఇప్పుడు ఫలితాలు వచ్చాక పాత సారథు లనే ఆ పార్టీ కొనసాగించింది. ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలతో గత మార్చిలో ఉత్తరాఖండ్ సీఎం త్రివేంద్ర సింగ్ రావత్‌ను మార్చారు. వచ్చిన తీరథ్ సింగ్ రావత్ సైతం వివాదాస్పద మయ్యారు. స్త్రీల వస్త్రధారణపై వ్యాఖ్యలు, హరిద్వార్ కుంభమేళాలో కోవిడ్ నిబంధనల వైఫల్యం, టీకాల డేటాలో ప్రభుత్వ మతలబుల లాంటి కారణాలతో పదవి పోగొట్టుకున్నారు. ఆయన స్థానంలో గత జూలైలో పగ్గాలు చేతబట్టి, ఉత్తరాఖండ్‌కు సీఎం అయ్యారు ధామీ. ఓటమి అంచున ఉందనుకున్న పార్టీ అదృష్టాన్ని తిరగరాశారు. తీరా ఓడిపోతుందనుకున్న బీజేపీని గెలిపించారు. సొంత సీటులో ఓడినా, పదవి రేసులో మాత్రం అధిష్ఠానం ఆశీస్సులతో గెలిచారు. మణిపూర్ సంగతికొస్తే, 79.85 శాతంతో దేశ సగటు కన్నా ఎక్కువ అక్షరాస్యత రేటున్న ఈ కీలక సరిహద్దు రాష్ట్రంలో తీవ్రవాదం, జాతుల ఘర్షణ కూడా ఎక్కువే. 60 స్థానాల ఈశాన్య రాష్ట్రంలో 2017లో బీజేపీ గెలిచింది 21 సీట్లే. అప్పట్లో 28 సీట్లతో కాంగ్రెస్ అతి పెద్ద పార్టీగా అవతరించినా, కమలనాథులే ప్రభుత్వం ఏర్పాటుచేయడం మరో పెద్ద కథ. ఆటుపోట్లెన్నో తట్టుకుంటూ అయిదేళ్ళుగా విజయవంతంగా మైనారిటీ ప్రభుత్వం నడిపారు బీరేన్ సింగ్. తాజా ఎన్నికల్లో పార్టీ బలాన్ని 32కు పెంచి, మెజారిటీ సాధించి పెట్టారు. సీఎం సీటుకు ఇతరులు పోటీ పడ్డా, బీరేన్‌కు అది అనుకూలించింది. బీరేన్ నియంతృత్వ ధోరణిని నిరసించే అసమ్మతి వర్గం చివరకు ఏమీ చేయలేకపోయింది. అధిష్ఠానం సహజంగా విజయసారథి వైపే మొగ్గింది. ఎన్నికల అనంతరం ఆరుగురు ఎమ్మెల్యేల జనతాదళ్ (యు), అయిదుగురు ఎమ్మెల్యేల నాగాలాండ్ పీపుల్స్ ఫ్రంట్ మద్దతుతో ఈసారి బీరేన్‌ది సుస్థిర సర్కార్. నాగాలాండ్ సరిహద్దు గ్రామాలతో ఘర్షణలు, నిరుద్యోగం, వివాదాస్పద సాయుధ బలగాల చట్టం లాంటి వాటిని బీరేన్ ఎలా పరిష్కరిస్తారో? ఎమ్మెల్యేల బేరసారాలకూ, పార్టీ ఫిరాయింపులకూ పేరుపడ్డ 40 స్థానాల గోవాలో గతంలో అతి పెద్ద పార్టీ కాంగ్రెసైనా, బీజేపీ అధికారం చేజిక్కించుకుంది. కాంగ్రెస్ చీలిక వర్గం వచ్చి కలవడం కలిసొచ్చింది. తాజా ఎన్నికల్లో మాత్రం మెజారిటీకి ఒక్క సీటు తక్కువగా 20 సీట్లతో బీజేపీనే అతి పెద్ద పార్టీగా అవతరించింది. కానీ, అంతర్గత కలహాలు, సీఎం ఆశావహులతో చిక్కొచ్చింది. పార్టీని గెలిపించిన ప్రమోద్ సావంత్ సొంత పార్టీలోని ప్రత్యర్థి విశ్వజిత్ రాణే లాంటి వారిని దాటుకొని రావాల్సిన పరిస్థితి. ఫలితాలొచ్చి పది రోజులు దాటినా, అనేక కారణాలతో ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైంది. అమిత్ షా స్వయంగా ప్రమోద్, విశ్వజిత్‌లతో భేటీ జరిపినట్టు వార్తలొచ్చాయి. ఇతర పార్టీల మద్దతు కూడగట్టిన ప్రమోద్‌నే సారథిగా అధిష్ఠానం మరోసారి ఎంచుకుంది. ఎన్నికలలో అధికార పక్షానికి ఉండే సహజ వ్యతిరేకతకు ఎదురొడ్డి, ముందుండి మరీ పార్టీని గెలిపించడం ఈ రెండోసారి సీఎంలకున్న సానుకూలత. బీరేన్, ధామీ, ప్రమోద్ సావంత్‌లకు మళ్ళీ సీఎం పీఠం దక్కింది అందుకే. బీజేపీ నేతలూ ఆ మాటే చెబుతున్నారు. అయితే, శాసనసభా పక్ష సమావేశాల్లో ఏకగ్రీవంగా జరిగిన ఎన్నిక లాంటి లాంఛనపూర్వక మాటలకు చాలా ముందే రాజ్‌నాథ్ సింగ్ లాంటి పరిశీలకుల నోట కాబోయే ముఖ్యమంత్రులెవరో సూచనలు వచ్చేశాయి. "మ్యాచ్‌ను అద్భుతంగా ముగించే క్రికెటర్ ధోనీ లాంటి వారు ధామీ" లాంటి వ్యాఖ్యలు అందుకు నిదర్శనం. మొత్తానికి, ఒకప్పటి కాంగ్రెస్ అధిష్ఠానం లాగే, నేటి బీజేపీ కూడా సీల్డ్ కవర్ సీఎంల సంస్కృతికి అతీతమేమీ కాదని తాజా సీఎం ఎంపికలతో తేలిపోయింది. పార్టీ జెండాను మరింత పైకెత్తడంలో ఈ సరికొత్త పాత సీఎంలు సఫలమైతే అధిష్ఠానానికి అంతకు మించి ఇంకేం కావాలి!

## సామాన్యుని రాజకీయ అసామాన్యుడు




'ఇవాళ ఈ గోడలు పరదాల మాదిరి కదులుతున్నాయి. కాని పునాదులే కదలాల్సి ఉన్నది' అని హిందీ కవి దుష్యంత్ కుమార్ రచించిన కవితను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యంత ఇష్టంతో చదువుతూ ఉంటారు. 'హోంగే కామియాబ్.. హోంగే కామియాబ్ ఏక్ దిన్' (ఏదో ఒకరోజు విజయం సాధిస్తాను) అన్న పాటను కూడా ఆయన తన ఆమ్ ఆద్మీ పార్టీ సమావేశాల్లో పాడుతుంటారు. భారతీయ జనతా పార్టీ విజృంభణ పవనాలలో వందేళ్లకు పైగా చరిత్ర గల కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు కకావికలయిన తరుణంలో కేజ్రీవాల్ ఒక్కరే విజయ కేతనం ఎగురవేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భవించిన పదేళ్లకే ఆ పార్టీకి ఆయన దేశ వ్యాప్తంగా ఉనికిని సాధించారు. అనేక రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికల్లో ఆప్‌కు విజయం సాధించారు. ఇటీవల పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ అఖండ విజయం సాధించిన తర్వాత కాంగ్రెస్‌తో సహా ప్రాంతీయ పార్టీల అధినేతలు ఎవరూ ఆప్ అధినేతను అభినందించి ఉండకపోవచ్చు. అంతమాత్రాన కేజ్రీవాల్ విజయం విలువ తరిగిపోదు. కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు కేజ్రీవాల్ నుంచి నేర్చుకోవాల్సింది ఏమిటి? పంజాబ్‌లో విజయం సాధించిన రెండు రోజుల్లోనే కేజ్రీవాల్ 9 రాష్ట్రాల్లో తన పార్టీ ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. ముఖ్యంగా ఈ సంవత్సరాంతంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే గుజరాత్‌కు ఆయన సందీప్ పాథక్‌ను రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నియమించారు. గుజరాత్‌లో ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీ గాంధీనగర్, సూరత్ మునిసిపల్ కార్పోరేషన్లలో 64 వార్డులను గెలుచుకుంది. ఢిల్లీ ఐఐటీలో అధ్యాపకుడైన సందీప్ పాథక్ తెరవెనుక వ్యూహకర్తగా ఆప్ పార్టీ వర్గాలు భావిస్తాయి. ఎన్నికల సర్వేలు జరపడం, సరైన అభ్యర్థులను ఎంపిక చేయడం, కేడర్‌ను నిర్మించడంలో దిట్ట అయిన సందీప్ పాథక్‌ను గుజరాత్ ఇన్‌ఛార్జిగా నియమించడంలోనే కేజ్రీవాల్ దృష్టి ఎటువైపు మళ్లుతున్నదో అర్థం చేసుకోవచ్చు. గుజరాత్‌లో మోదీని ఢీకొనడం సామాన్యమైన విషయం కాదని కేజ్రీవాల్‌కు తెలుసు. అయితే అంతమాత్రాన వెనుకంజవేసే తత్వం కాదు ఆయనది. అలా రాజీపడే తత్వమే ఉంటే ఆయన ఐఐటిలో చదివిన తర్వాత తాను చేరిన ఐఆర్‌ఎస్ సర్వీస్‌కు రాజీనామా చేసి అవినీతికి వ్యతిరేకంగా సంస్థను స్థాపించి, అన్నా హజారే ఉద్యమంలో పాల్గొనే ధైర్యం చేసి ఉండేవాడు కాదు. ఆమ్ ఆద్మీ పార్టీని నిర్మించి అనేక ఆటుపోట్లను తట్టుకుని, జైలు శిక్షను కూడా భరించి పోరాడి ఉండేవాడు కాదు.

ఢిల్లీలో రెండు సార్లు మోదీ ధాటిని తట్టుకుని సుస్థిరంగా నిలబడ్డ నేత అరవింద్ కేజ్రీవాల్. ఇవాళ పంజాబ్‌లో అఖండ విజయం సాధించిన తర్వాత కేజ్రీవాల్ అనే శక్తిని తక్కువ అంచనా వేయడం సరైంది కాదన్న విషయం అనేక మందికి అర్థమవుతోంది. సైద్ధాంతికంగా భారతీయ జనతా పార్టీని దెబ్బతీయగలిగిన రాజకీయ పార్టీలు ఏవీ సమీప భవిష్యత్‌లో ఉద్భవించే అవకాశాలు కనపడని తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీ తనను తాను మలుచుకున్న తీరు, బిజెపి లక్ష్యంగా పెట్టుకున్న ఓటు బ్యాంకును కూడా తన వైపుకు తిప్పుకున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీతో పాటు అనేకమంది ప్రతిపక్ష నేతలు బిజెపి ఓటు బ్యాంకును తమ వైపుకు తిప్పుకునేందుకు నానా మతపరమైన విన్యాసాలు చేశారు. తీర్థయాత్రలు చేశారు. తాము కూడా దేశ భక్తులమేనని ప్రకటించుకున్నారు. కానీ వారెవ్వరినీ నమ్మని ప్రజలు కేజ్రీవాల్‌ను విశ్వసించారు. కేజ్రీవాల్ జరిపే ప్రతి సమావేశమూ దేశభక్తి గీతాలతో, స్వాతంత్ర్య సమరయోధుల ప్రశంసలతో ప్రారంభమవుతుంది. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, బాబా సాహెబ్ అంబేడ్కర్ లాంటి నేతలను స్మరించకుండా ఆప్ సమావేశాలు ప్రారంభం కావు. హనుమాన్ చాలీసా తనకు కంఠతా వచ్చని ఆయన ఒక సందర్భంలో నిరూపించుకున్నారు. ఇటీవల పంజాబ్ ముఖ్యమంత్రిగా భగవత్‌మాన్ సర్దార్ భగత్‌సింగ్ పుట్టిన గ్రామం ఖట్కర్ కలాన్‌లో ప్రమాణ స్వీకారం చేయడం విస్మరించదగిన విషయం కాదు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు పాఠ్య ప్రణాళికలో దేశభక్తిని ఒక పాఠ్యాంశంగా చేర్చిన ఘనత కూడా కేజ్రీవాల్‌కే దక్కుతుంది. దేశభక్తి విషయంలోనే కాదు, మత రాజకీయాల విషయంలో కూడా బిజెపిని కేజ్రీవాల్ సమర్థంగా ఎదుర్కోగలిగారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మతకల్లోలాలు జరిగాయి. యూనివర్సిటీల్లో విద్యార్థులపై దాడులు జరిగాయి. పౌరసత్వ చట్టానికి నిరసనగా షాహీన్‌బాగ్‌లో నెలల తరబడి ప్రదర్శనలు జరిగాయి. వాటి వెనుక రాజకీయాలు తెలిసిన కేజ్రీవాల్ ఈ వివాదాల్లో తల దూర్చలేదు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 అధికరణ రద్దును కూడా ఆయన సమర్థించారు. కుడి, ఎడమ వాదాల మధ్య వ్యూహాత్మకంగా మధ్యే వాదాన్ని అవలంబించారు. తద్వారా ఢిల్లీలో ఓటు బ్యాంకు మెజారిటీ, మైనారిటీల మధ్య చీలకుండా కాపాడుకోగలిగారు. అటు మెజారిటీ వర్గాలు, ఇటు మైనారిటీ వర్గాలు ఆయనకు మద్దతునిచ్చాయి. ఇవాళ బిజెపిని రాజకీయంగా తట్టుకోవాలంటే ఏ వైఖరి అవలంబించాలో తెలిసిన నేతగా తనను తాను రుజువు చేసుకున్నారు. ఢిల్లీలో లోక్‌సభలో మొత్తం ఏడు సీట్లను బిజెపికే కట్టబెట్టిన ఢిల్లీ ప్రజలు అసెంబ్లీలో మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి 70 సీట్లలో 62 సీట్లు కట్టబెట్టి ఘన విజయం అందించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి విషయంలో కేజ్రీవాల్ గత ప్రభుత్వాల కంటే తాను ఎన్నో రెట్లు మెరుగని నిరూపించుకున్నారు. సామాన్యుల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అత్యంత ఆధునికంగా, అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దిన ఘనత దేశంలో తొలుత కేజ్రీవాల్‌కే దక్కుతుంది. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య ప్రతి ఏడాదీ 2 లక్షల చొప్పున పెరుగుతుండగా, ప్రస్తుతం దాదాపు 17 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రతి ఏడాదీ అదనంగా విద్యకు బడ్జెట్‌ను రెట్టింపు చేసి రూ.6600 కోట్లకు పెంచిన కేజ్రీవాల్ ఆరోగ్యానికీ అంతకంటే ఎక్కువగా రూ. 7500 కోట్లు కేటాయించి తన ప్రాథమ్యాలేమిటో నిరూపించుకున్నారు. ఢిల్లీలో అడుగడుగునా సామాన్యులకు మొహల్లా క్లినిక్‌లు లభ్యమవుతాయి. తాజాగా ప్రతి మెట్రో స్టేషన్‌లో ఈ వైద్యశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అనధికార కాలనీలు, మురికివాడల అభివృద్ధికి రూ.8వేల కోట్లు కేటాయించడం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం, 20వేల వరకు లీటర్ల వరకు ఉచిత నీటి సరఫరా, మహిళలకు ఉచిత బస్సు రవాణా మొదలైన పథకాలు ఆయన ప్రభుత్వంపై జనాదరణ పెరిగేలా చేసింది. అదే సమయంలో రహదారులు, ఫ్లైఓవర్లు వంటి కనీస మౌలిక సదుపాయాల నిర్మాణం విషయంలో కూడా కేజ్రీవాల్ ప్రభుత్వం ఎక్కడా వెనక్కు తగ్గలేదు. విచిత్రమేమంటే అనేక ఉచితాలను సమకూరుస్తున్నప్పటికీ ఢిల్లీ రెవెన్యూ మిగులును సాధించగలుగుతోంది, 2019-20లో రూ. 9354 కోట్ల మేరకు, 2020-21లో రూ.7239 కోట్ల మేరకు ఢిల్లీ రెవిన్యూ మిగులును సాధించిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలే తేల్చాయి. అన్ని రాష్ట్రాలకంటే తక్కువగా కేవలం 0.7 శాతం మాత్రమే ఆర్థిక లోటును కనపరుస్తూ, ఒక వైపు ప్రభుత్వ వ్యయాన్ని భారీ ఎత్తున పెంచుతూనే, ప్రజలకు ఉచితాలను సమకూరుస్తూనే, గత అయిదేళ్లుగా రెవిన్యూ మిగులును సాధించగలగడం కేజ్రీవాల్ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సమర్థతకు నిదర్శనం. గత అయిదారేళ్లలో ఢిల్లీ అభివృద్ధి రేటు 11-23 శాతం మేరకు ఉన్నది, దేశ జనాభాలో 1.49 శాతం ఢిల్లీలో ఉన్నప్పటికీ జీడీపీలో ఢిల్లీ వాటా 4.4 శాతం. ఢిల్లీ తలసరి ఆదాయం 3.54 లక్షలు కాగా ఇది జాతీయ తలసరి ఆదాయం కంటే మూడు రెట్లు ఎక్కువ. 'మీరు ఉచితాలను ఏ విధంగా ఇవ్వగలుగుతున్నారు?' అని అడిగినప్పుడు కేజ్రీవాల్ ఇచ్చిన సమాధానం చాలా మందిని ఆశ్చర్యపరుస్తుంది. 'మంత్రులకు, ఎమ్మెల్యేలకు కోట్లాది రూపాయల మేరకు ఉచితంగా సౌకర్యాలు సమకూరుస్తున్నప్పుడు ప్రజల సంక్షేమానికి ఖర్చు పెడితే తప్పేముంది?' అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. 'పరిమిత డోస్‌లో ఉచితాలను సమకూర్చడం ఆర్థిక వ్యవస్థకు మంచిది. దాని వల్ల ప్రజల చేతుల్లో అధికంగ డబ్బు ఆడుతుంది. ప్రజలపై అదనపు పన్నులు వేయనవసరం లేకుండా, బడ్జెట్ లోటు లేకుండా ఉచితాలు ఇవ్వడం ఆరోగ్యకరం' అని ఆయన చెప్పారు. అంతేకాదు, ఫ్లైఓవర్లు, ఇతర నిర్మాణాలను నకాలంలో కేటాయించిన వ్యయం కంటే తక్కువ ఖర్చుకు పూర్తి చేయడం ద్వారా మిగిలిన మొత్తాన్ని ఉచితాలను సమకూర్చగలుగుతున్నానని ఆయన ఒక సందర్భంలో చెప్పుకోగలిగారు. ఉదాహరణకు మంగోల్ పురి నుంచి మధుబన్ చౌక్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి అంచనా వ్యయం రూ.423 కోట్లు కాగా దాన్ని రూ.323 కోట్లకే పూర్తి చేశారు. ఈ వంద కోట్లను సబ్సిడీలకు మళ్లించాను. ఒక్క ఫ్లై ఓవర్ల నిర్మాణాల్లోనే రూ. 500 కోట్లు ఆదాచేశాము అని ఆయన చెప్పారు. ఉచితాల కోసం భారీ ఎత్తున అప్పులు చేసి, ప్రజలపై పన్నులు పెంచి, అంచనా కంటే అత్యధిక మొత్తం వేల కోట్ల ప్రజాధనం వృధా చేసి కొల్లగొట్టే ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కేజ్రీవాల్ నుంచి నేర్చుకోవాల్సింది ఏమీ లేదా? కేజ్రీవాల్ టీమ్‌లో అత్యధికులు విద్యాధికులు, ఇంజనీర్లు, డాక్టర్లు, యువకులు. ఢిల్లీలో అనేకమంది ప్రముఖ జర్నలిస్టులను ఆయన తన టీమ్‌లో చేర్చుకున్నారు. పార్టీకి సహాయపడే ఒకరిద్దరు వ్యాపారవేత్తలకు ఆయన రాజ్యసభ సీట్లు ఇచ్చినప్పటికీ అత్యధికులు విద్యావంతులు, మేధావులు. తన మంత్రివర్గంలో కాని, అసెంబ్లీ, రాజ్యసభ సీట్లలో కాని ఆయన ఎక్కడా బంధు ప్రీతికి, కుటుంబ సభ్యులకు తావివ్వలేదు. లంపెన్ శక్తులను చేరనివ్వలేదు. లెఫ్టినెంట్ గవర్నర్ సహాయంతో ఆయనను ఇరికించేందుకు కేంద్రం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఏ మాత్రం విజయవంతం కాలేదు. కేజ్రీవాల్‌తో పాటు ఐఆర్‌ఎస్ అధికారిగా పనిచేసిన ఆయన సతీమణిని నానా వేధింపులకు గురిచేస్తే ఆమె రాజీనామా చేశారు. ఆయన కుమార్తె ఐఐటీలో 3322 ర్యాంకు సంపాదించి ఢిల్లీ ఐఐటిలో సీటు సాధించారు. ముఖ్యమంత్రి అయినప్పటికీ సామాన్యుడిలా వ్యవహరిస్తూ సాయంకాలం వీలున్నప్పుడల్లా మండీ హౌజ్ వద్ద నాటక ప్రదర్శనలకు హాజరయ్యే కేజ్రీవాల్ ఢిల్లీకి మాత్రమే పరిమితం కాకూడదనుకోవడంలో తప్పేముంది?

## మతచిహ్నాలకన్నా చదువే ముఖ్యం



హిజాబ్ ధారణ అంశం మీద కర్ణాటక హైకోర్టులో వాదనలు జరుగుతున్నాయి. ఆ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాదులు హిజాబ్ గురించి వాదిస్తూ, ఇతర మతాల వారి గుర్తులను ప్రశ్నిస్తున్నారు. ఇది శుభ పరిణామం. దేశం సెక్యులర్ అయినపుడు ప్రజలందరు తమ తమ మతాలను ఇంటికి మాత్రమే పరిమితం చెయ్యాల్సి ఉంటుంది. పిటిషనర్ తరఫున హిందూ అమ్మాయిలు గాజులు వేసుకుని పాఠశాలకు రావటాన్ని ప్రశ్నించారు. అయితే క్రైస్తవ విద్యాసంస్థల్లో హిందూ అమ్మాయిలు గాజులు, బొట్లు, తలలో పూలు పెట్టుకుని స్కూల్‌కు రాకూడదు. పసుపు రాసుకోకూడదు. ఈ విద్యాసంస్థలు అమలుచేసే ఆ నిబంధనలకు లోబడే హిందూ ఆడపిల్లలు అక్కడ చదువుకుంటున్నారు. ఆ మత చిహ్నాలకన్నా చదువు ముఖ్యం అనుకోవడం వల్ల వారు ఆందోళన చెయ్యలేదు. గతంలో ముంబైలోని భారత్ విద్యా సొసైటీ వారు హిజాబ్ కూడదు అన్నప్పుడు ముస్లిం అమ్మాయిలు ముంబై హైకోర్టును ఆశ్రయించగా స్కూల్ విధానాన్ని ఆ కోర్టు సమర్థించింది. స్కూల్ యూనిఫాం నిబంధనలు సరైనవేనని 2003లో తీర్పునిచ్చింది. 2018లో కేరళ హైకోర్టు కూడా ఇటువంటి తీర్పునే ఇచ్చింది. స్కూల్‌లో నిర్వహించే స్టూడెంట్ పోలీస్ ప్రాజెక్ట్‌లో హిజాబ్ ధరించి రావడానికి వీలులేదని కేరళలో అధికారంలో ఉన్న వామపక్ష ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని కేరళ హైకోర్టు సమర్థించింది. కాబట్టి విద్యాసంస్థలలో యూనిఫాం తప్పనిసరి. యూనిఫాం అనేది సామాజిక, ఆర్థిక అసమానతలు, గుర్తింపులు లేకుండా పిల్లలంతా ఒక్కటేనన్న భావన కల్పించేందుకు రూపొందించినది. మేము అందరిలా కాదు, మా మతం మాకు ముఖ్యం అని ఎవరు వాదించినా దానిని తిరస్కరించాల్సిందే. కర్ణాటక హైకోర్టు కూడా సెక్యులర్ భావనకు అనుకూలంగా తీర్పునిస్తుందని ఆశిద్దాం.

## టూల్స్ స్టోన్స్ కేర్ షాప్ ను ప్రారంభించిన రఘునందన్ యాదవ్



ప్రజాపాలన శేర్లింగంపల్లి : ఆఫీస్ పేట్ ఆదిత్య నగర్ లోని అనిత పవర్ టూల్స్ అండ్ స్టోన్ కేర్ షాప్ ను ప్రారంభించిన బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి మరియు కంటెస్టెంట్ కార్పొరేటర్ మారబోయిన రఘునాథ్ యాదవ్ , ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కపిల్ శర్మ వారి మిత్రులు మదన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 400 కి.మీ. మైలురాయి దాటిన ప్రజాప్రస్థానం

**వైఎస్ఆర్ టిపి మహిళా కన్వీనర్ పి.సుధారాణి**



వికారాబాద్ బ్యూరో 23 మార్చి ప్రజాపాలన : వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్ర 400 కిలో మీటర్లు దిగ్విజయంగా పూర్తి చేసుకుందని వైఎస్ఆర్ టిపి మహిళా కన్వీనర్ పి.సుధారాణి అన్నారు. బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండలం చండేపల్లి గ్రామంలో వైయస్ షర్మిల ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యలపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా వైఎస్ఆర్ తెలంగాణ పార్టి మహిళ కన్వీనర్ పి. సుధా రాణి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం



కొడిమ్యాల, మార్చి 23 ( ప్రజా పాలన ప్రతినిధి): ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు చొప్పదండి శాసనసభ్యుడు రవిశంకర్ సూచనల మేరకు తేదీ 23-03-2022రోజున ఉదయం 10.00గంటలకు శ్రీమతి మెన్నెని స్వర్ణలత రాజనర్సింగరావు మండల పరిషత్ అధ్యక్షురాలు అధ్యక్షతన గౌరవ సభ్యులతో మండల ప్రజాపరిషత్ కార్యాలయంము నందు ప్రత్యేక సమావేశము జరిపి ఈ క్రింది అంశములను చర్చించి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించడమైనది. ఇట్టి సమావేశంలో కొడిమ్యాల మండలంలోని ఇరవై నాలుగు గ్రామాల పరిధిలోని రైతుల యాసంగి మరియు వర్షాకాలంలో పండించిన పంటలను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బసనావేణి మహేష్, ఊటుకూరు మల్లారెడ్డి, సామల లక్ష్మణ్, డబ్బు జగన్మోహన్ రెడ్డి, చీకట్ల సింధు మహేష్, మేక మరియా రవి పాల్గొని ఎంపీడీవో పద్మజ గారికి తీర్మానం పత్రము అందించడం జరిగింది.

## జంట కార్పొరేషన్లో వరద ముంపుకు శాశ్వత పరిష్కార పనులపై సమీక్ష



మేడిపల్లి, మార్చి 23 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట మున్సిపల్ కార్పొరేషన్ ల పరిధిలో వరద ముంపుకు శాశ్వత పరిష్కారం కొరకు ఎస్ ఎన్ డి పి ద్వారా రూ. 110కోట్లతో నిర్మాణం చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనుల పురోగతిలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పి సి. ఈవసంత, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,జంట మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు డాక్టర్ పి రామకృష్ణారావు, బి శ్రీనివాస్, కార్పొరేటర్లు, ఎస్ ఎన్ డి పి అధికారులు, ఇరు కార్పొరేషన్ల అధికారులు,నాయకులు కొత్త రవి గౌడ్, బోడిగే కృష్ణ,పట్టణ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహా చండీయాగం లో పాల్గొన్న కందాల..



పాలేరు మార్చి 23 ప్రజాపాలన ప్రతినిధి : నెలకొండపల్లి మండలం. అరేగూడెం గ్రామంలో మహా చండి యాగం లో పాల్గొన్నపాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అరేగూడెం గ్రామంలో జరుతున్న మహా చండి యాగం కార్యక్రమం లో పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య జడ్పీ ఉపాధ్యక్షురాలు మరికంటి. ధన లక్ష్మి వంగవీటి నాగేశ్వరావు సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు సతీష్ రైతు మండల కన్వీనర్ శాఖమూరి సతీష్ తెరాస పార్టీ కార్యకర్తలు అర్చకులు పాల్గొన్నారు.

# ఘనంగా రామ్ మనోహర్ లోహియా జన్మదిన వేడుకలు



జన్నారం రూరల్ , మార్చి23, ప్రజాపాలన: జన్నారం మండల కేంద్రంలోని సమాజ్ వాదీ పార్టీ మండల కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాలువ శ్రీనివాస్ యాదవ్ ఆద్వర్యంలో రామ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రి మాట్లాడుతూ 2 లక్షలు ఇస్తే ఎస్.ఎం.సీ కమిటీలో సభ్యత్వం, 10 లక్షలు ఇస్తే ఒక తరగతి గది, 25 లక్షలిస్తే ప్రాథమిక పాఠశాలకు, 50 లక్షలు ఇస్తే ప్రాథమికోన్నత పాఠశాలలకు, 1కోటి రూపాయలు ఇస్తే ఉన్నత పాఠశాలకు దాతల పేర్లు లేదా వారు సూచించిన పేర్లు పెడతామని చెప్పారని గుర్తు చేశారు. ధనవంతుల పేరు ప్రఖ్యాతల కై సామాజికవర్గాలను బలి చేసే వ్యూహంలో తెలంగాణ ప్రభుత్వం కనబడుతుందని ఆయన విమర్శించారు. 2 లక్షల 57 వేల కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్ తెలంగాణలో పాఠశాలల అభివృద్ధికై చేతులు రావడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ప్రభుత్వ బడ్జెట్లో విద్యకు పదకొండు శాతం నిధులు కేటాయించి ఆ తర్వాత క్రమంగా తగ్గిస్తూ ప్రస్తుతం 6 శాతానికి ఎందుకు కుదించిందని ప్రశ్నించారు. కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు విద్యకు కేటాయించాలని. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై విద్యార్థులు ఉద్యోగులు కళాకారులు మేధావులు సామాజిక వర్గాలు , మహిళలు చేసిన పోరాటాలను మర్చిపోగలమా అని, వందలమంది అమరత్వంతో తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుం దని పేర్కొన్నారు. అమరుల, ఉద్యమకారుల పేర్లు పాఠశాలలకు పెడితే విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని సూచించారు. అక్రమ మార్గంలో వ్యాపారులు, కాంట్రాక్టర్లు సంపాదించిన డబ్బుతో పేర్లు పెట్టి విద్యార్థులను బానిసలను చేస్తున్నారని , ఆత్మ గౌరవం కోరుకునే ప్రజలు విద్యకై బిక్షమెత్తు కోవాలా? అని అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత కాదా? అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని గుర్తు చేశారు. అమరుల పేర్లతో కీర్తింప చేద్దాం- డబ్బు మాఫియా నుండి విద్యను రక్షించుకుందాం. అనే నినాదంతో డా. రామ్మనోహర్ లోహియా జయంతి మార్చి 23 నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఏప్రిల్-14-2022 వరకు విద్య యాత్రను తెలంగాణలో కొనసాగించ డా నికి సమాజ్ వాదీ పార్టీ శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ సందర్భంగా జిన్నారం మండలం అధ్యక్షునిగా చింతా అనిల్ మహీంద్రాను పార్టీ కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాన్ని అందజేశారు.

## సమ్మక్క, సారక్క లను అవమానించిన చిన జీయర్ స్వామి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**అఖిల భారత బంజారా సేవ సంఘం డిమాండ్**



శేర్లింగంపల్లి, ప్రజాపాలన -మార్చి 17 ఆదివాసి దేవతలైన సమ్మక్క, సారక్క లు దేవతలే కాదని, వారిని కోట్లాదిమంది ఆరాధించడం ఏమిటని తీవ్రంగా అవమానించిన చిన జీయర్ స్వామి ని అరెస్ట్ చేసి అతని పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని అఖిల భారత బంజారా సేవ సంఘ%శీ% రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కోట్లాది మంది ప్రజలు సమ్మక్క-సారక్క లను ఎందుకు ఆరాధిస్తారని వాళ్లు దేవతలు కాదని వాళ్ళు అడవిలో ఒక సామాన్యమైన వారని, అటువంటి వారికి కోట్లాది రూపాయలు ముడుపులు ఎందుకు సమర్పిస్తున్నారని అవహేళన చేస్తూ, కించపరుస్తూ చిన్న జీయర్ స్వామి మాట్లాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల అండదండలతో దొంగ డేరా బాబా గా మారి భక్తి ముసుగులో దేవుడే కానీ రామానుజుల వంటి వారి విగ్రహం పెట్టి వేల కోట్ల రూపాయలు దోపిడీకీ పాల్పడుతున్నాడు. సామాన్యమైన టైపిస్ట్ ఉద్యోగం చేస్తూ అంచలంచలుగా చిన్న జీయర్ అవతారమెత్తి ఒక దొంగ డేరా బాబా గా మారి వేల కోట్ల సామ్రాజ్యాన్ని విస్తరించమని ఏ పురాణాల్లో వ్రాశారో చెప్పాలి. బ్రాహ్మణ దేవతలే దేవతలని మిగిలిన కింది కులాల దేవతలందరూ దేవతలు కాదని అహంకార, ఆధిపత్య, మనువాదం తో మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దేవతలలో కూడా బ్రాహ్మణ దేవతలు ఉన్నారని చెప్పి దేవతలలో కూడా ఆధిపత్య దేవతలు అనగారిన కులాల దేవతలు ఉన్నారని వక్రభాష్యం చెప్పడం చిన్న జీయర్ స్వామిలాంటి దొంగ బాబా లకే సాధ్యం. ఆదివాసీ గిరిజన సమాజాల్లో అడవుల్లో నివసిస్తున్న తమ వారి కోసం ప్రాణాలకు తెగించి పోరాడి అమరులైన వారిని దేవతలుగా కొలిచే సాంప్రదాయం ప్రాచీన కాలం నుండి వస్తున్నది. అటువంటి ఆదివాసి గిరిజన దేవతలకు అతీత శక్తులు ఉంటాయని కోట్లాది మంది ప్రజల నమ్మకం. వారి నమ్మకాలను కించపరుస్తూ అవహేళన పరచడం చిన్న జీయర్ స్వామి లాంటి దొంగ బాబాలకు చరిత్ర గురించి ఏమాత్రం అవగాహన లేదని తెలుస్తున్నది. పురాతన ఋగ్వేదం నుండి వైదిక పురాణ గ్రంథాలన్నిటిలోనూ ఆదివాసి వీరుల పోరాటం, దేవతలుగా కొలిచిన పద్ధతి గురించి చెప్పబడింది. బ్రాహ్మణ దేవతలు ప్రత్యేకంగా ఉన్నారని ఎక్కడ రాయబడ లేదు. పురాణాలను అవపోశన పట్టిన ఈ దొంగ బాబా కు తెలియంది కాదు. కావాలనే కింది కులాల దేవతలను అవమానించడం వలనా బ్రాహ్మణ దేవతలను ఆరాధించే ప్రజలు పెరిగి చిన్న జీయర్ స్వామి లాంటి దొంగ బాబాల ఆర్థిక సామ్రాజ్యాన్ని విస్తరించుకోవాలనే కుట్రలో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. దేశంలో మనువాద భావజాలాన్ని తిరిగి ప్రతిష్టించాలని చూస్తున్న సంస్థలకు ఊతం ఇచ్చేదిగా చిన్న జీయర్ స్వామి మాటలు ఉన్నాయన్నారు. సమ్మక్క, సారక్క లను కించపరుస్తూ అవహేళన చేసిన చిన్న జీయర్ స్వామి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ముచింతల వ్యాపార సామ్రాజన్ని ముట్టడిస్తం జాగ్రత్త అన్ని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

## దివ్యాంగుల బస్సు పాసు మేళా



బోనకల్, మార్చి 23 ప్రజాపాలన ప్రతి నిధి: మధిర డిపో వారి ఆధ్వర్యంలో గోవిందాపురం (యల్) గ్రామ పంచాయతీ కార్యాలయంలో దివ్యాంగులకు బస్ పాస్ మేళ నిర్వహించారు. అర్హులైన దివ్యాంగులకు బస్ పాస్ లు అందజేశారు. ఈ పాస్ తో సంవత్సరమంతా 50% శాతం రాయితీతో పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, డీలక్స్ బస్సులలో ప్రయాణం చేయవచ్చునని డిపో అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమ్మినేని బాబు,ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, గ్రామ కార్యదర్శి నరసింహ రావు , ఐకెపి సిసి శ్రీనివాస రావు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. 24-03- 2022న తూటికుంట్ల గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బస్సు పాసు మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలియజేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్ పర్సన దావ వసంత



వెల్గటూర్, మార్చి 23 (ప్రజాపాలన ప్రతినిధి): వెల్గటూర్ మండలంలో 4 కోట్లతో చేగ్యాం రాంనూర్ గ్రామాల మధ్య కొడిశెరా ఒర్రేపై హైలెవల్ బ్రిడ్జికి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు బ్యాక్ వాటర్ తో ఇబ్బంది పడుతున్న ఈ ప్రాంత వాసులకు ఎంతో మేలు చేసే బ్రిడ్జి నిర్మాణానికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టు భూనిర్వాసితులకు 53 మందికి 1కోటి 60 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం 13 మంది లబ్ధిదారులకు 1301508 రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిషత్ చైర్మన్ దా వసంత సురేష్కలెక్టర్ రవి ఆర్డీవో మాధురి ఎంపీపీ కునమల్ల లక్ష్మీ లింగయ్య, స్థానిక సర్పంచ్ బొడుక మంజుల గంగయ్య, ఉప సర్పంచ్ కుషపెల్లి రేణుక రవి, లావణ్య సనిల్, ద్యావనపల్లి లక్ష్మీ ఎల్లయ్య, టిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు సింహాచలం జగన్, జూపాక కుమార్తె, యువత అధ్యక్షులు బిడారి తిరుపతి,అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా బస్ పాసులు..

**సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర..**



తల్లాడ, మార్చి 23 (ప్రజా పాలన న్యూస్): దివ్యాంగులకు ఆసరాగా ఉండేందుకు 50 శాతం రాయతీతో బస్ పాసులు మంజూరు చేసినట్లు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. బుధవారం తల్లాడలో ఆయన దివ్యాంగులకు బస్సు పాసులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, టి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డం.వీరమోహన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి.భద్ర రాజు, తహశీల్దార్ గంట శ్రీలత, ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, ఎస్సై పి.సురేష్, వైరా జడ్పీటీసీ నంబురి కనకదుర్గ, సర్పంచుల సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారపోగు వెంకట్, సర్పంచుల సంఘము మండల అధ్యక్షుడు శీలం కోట రెడ్డి, సర్పంచులు మాగంటి. కృష్ణయ్య, జొన్నలగడ్డ కిరణ్ బాబు, ఓబుల సీతారమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ సంధ్యారాణి..




తల్లాడ, మార్చి 23 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మదర్ తెరిసా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో తల్లాడలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దాతల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా నిర్వాహకులు కొత్తూరి ఫణీంద్ర, వైరా మార్కెట్ ఉపాధ్యక్షులు దూపాటి భద్రరాజు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు కర్నాటి లక్ష్మారెడ్డి, మిట్టపల్లి నరసింహారావు, నాయకులు పొట్టేటి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి



బోనకల్, మార్చి 23 పాలన ప్రతినిధి : మండల పరిధిలోని ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బోనకల్ మండలం రావల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గాదె కృష్ణారెడ్డి వైరా మండలం పాలడుగు గ్రామంలో గల భారత్ పెట్రోల్ బంక్ వద్దకు పెట్రోల్ కోసం వెళుతున్న క్రమంలో మధిర డిపోకు చెందిన బస్సు వైరా వైపు నుంచి వస్తూ వేగంతో ఢీ కొట్టడంతో టీవీఎస్ పై ఉన్న కృష్ణారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. కృష్ణా రెడ్డి మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై టి.కవిత వివరాలు సేకరించి, మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు కృష్ణారెడ్డి గతంలో ఇదే మండలంలో ఉపాధ్యాయుడుగా పని చేసి రిటైర్డ్ అయ్యారని,ఆయన మృతి పట్ల రాపల్లి, పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

# కనకదుర్గమ్మకు కుంభాభిషేకం నిర్వహించిన మంత్రి తలసాని...

### అనంతరం సత్యం థియేటర్ చౌరస్తాలో భగత్ విగ్రహం ఆవిష్కరణ...

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :అమీర్ పేట లో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. బుధవారం శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నూతన కలశ ప్రతిష్ట, కుంభాభిషేకం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు మంత్రికి వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు, అధికారులకు సూచించారు. ఇప్పటికే ఆలయంలో ప్రభుత్వ నిధులు, దాతల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఇంకా ఆలయంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు ఉంటే నివేదికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని చెప్పారు. తదనంతరం సత్యం థియేటర్ చౌరస్తాలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

భగత్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి తలసాని అమీర్ పేట లోని సత్యం దియేటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన భగత్ సింగ్ విగ్రహాన్ని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవిష్కరించారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సనత్ నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, ఆలయ చైర్మన్ మల్లిఖార్జునప్ప, ఈవో నరేందర్ బాగిందర్ సింగ్, సురేందర్ సింగ్, బల్విందర్ సింగ్, ప్రహ్లాద్ సింగ్, జోగిందర్ సింగ్, టిల్లు, మధు, నాయకులు కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, అశోక్ యాదవ్, హన్మంతరావు, గోవిలాల్ చౌహాన్,రోజా, లక్ష్మి, లతా, విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.





## వృద్దులను కుల బహిష్కరించిన ముదిరాజ్‌లు

జన్నారం రూరల్, మార్చి 23, ప్రజాపాలన: మండల కేంద్రం పోన్కల్ గ్రామానికి చెందిన తన తల్లిదండ్రులను ముదిరాజ్ కులం నుంచి కుల పెద్దలు బహిష్కరిం చారని ఐలవేని రవి ముదిరాజ్ ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం స్థానిక మీడియా ముందు గోడు వెళ్లువేసు కున్నాడు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తలిదండ్రులను పోన్కల్ ముదిరాజ్ కులం పెద్దలు వెలువేయడం ద్వారా జన్నారం పోలిస్ స్టేషన్ పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఎసిపి, సిఐ అదేశాలతో పోలీసులు రెండు మూడు సార్లు పోన్కల్ ముదిరాజ్ కులస్థులతో పిలిపించి మట్లాడారని ఐనా కులంలో కి పెద్దలు అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ఇప్పుడు కులం అందరితో సమాజంలో వుండి ఒంటరిగా బతుకుతున్నారని , కులంలో కలిసి ఉండాలంటే మూడు లక్షల రూపాయల కట్టాలని కుల పెద్ద ఒకరు షరతులు పెట్టినట్లు తెలిపారు. నాగరిక సమాజంలో అనగారికంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పెద్దమనుషులు దేవుని పెద్దమ్మతల్లి జాతర పోన్కల్ ముదిరాజ్ కులనికి దూరంగా పెట్టడంతో చూట్టూ ప్రక్కల వారు మమ్ము లను హెలంగా చేస్తు న్నారని తెలిపారు. ఇప్పటి కైనా కుల పెద్దలు తమ పై దయ చూపాలని , అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించండి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 23 మార్చి ప్రజాపాలన : రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కావలసిన అన్ని చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులపై అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు, రవాణా, జాతీయ రహదారులు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 32 ప్రమాద స్థలాలను గుర్తించడం జరిగిందని ఇట్టి స్థలాల్లో ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులతో పాటు అవసరమైన చోట సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరిగి, కొడంగల్, బొమ్మరాస్ పేట్, చనుగోముల పరిధిలో లో ఎక్కువగా ప్రమాద స్థలాల్లో గుర్తించినట్టు ఆమె తెలిపారు. పోలీస్, రవాణా, జాతీయ రహదారుల అధికారులు సంయుక్తంగా ప్రమాదకర స్తలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారికి గ్రామాల నుండి కలిపే అనుసంధాన రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించాలని అదేవిధంగా అవసరమైన స్థలాల్లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల ఇరువైపులా ఉన్న పెట్రోల్ బంకుల లోపలికి వచ్చి పోయే దారిలో స్పీడ్ బ్రేకర్లు వేసుకునేలా యాజమాన్యాలకు సూచించాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదకర స్థలాలలో 108 వహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరిగిన క్షతగాత్రుల కోసం జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేకంగా 7 ఐసియు బెడ్లను అందుబాటులోకి తేవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా తాండూరు వికారాబాద్ ఆస్పత్రులలో 2 బ్లడ్ బ్యాంక్ లను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కోటి రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా రవాణా అధికారి బద్రు నాయక్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు పరుస్తామని అన్నారు. కలెక్టర్ ఆదేశించిన సూచనల మేరకు అమలు పరుస్తామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చుటకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. తాహతుకు మించి అధికలోడుతో వెళ్లే వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి బద్రు నాయక్ , జిల్లా వైద్యాధికారి తుకారం , పంచాయతీ రాజ్ ఇ.ఇ శ్రీనివాస్ రెడ్డి , ఆర్ అండ్ బి ఇ.ఇ. శ్రీధర్ రెడ్డి, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారి శరత్ చంద్ర లతోపాటు తాండూర్, వికారాబాద్ వైద్యాధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీల బహుకరణ





ఇబ్రహీంపట్నం మార్చి 23( ప్రజా పాలన ప్రతినిధి): మండలంలోని ఏర్దడి గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి కెసిఆర్ కప్పు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా క్రీడాకారులకు టిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి ఆర్.ఎం.పి పి.ఎం.పి జిల్లా ప్రధాన కార్యదర్శి సొంత ఖర్చులతో క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు అనంతరం టాస్ వేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పెంట లింబాద్రి మాట్లాడుతూ.గౌరవ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనయుడు టిఆర్ఎస్ యువ నాయకులు కల్వకుంట సంజయ్ అన్న గారి నాయకత్వంలో నిర్వహిస్తున్నటువంటి మండల స్థాయి టోర్నమెంటులో అధిక సంఖ్యలో క్రికెట్ క్రీడాకారులు పాల్గొని టోర్నమెంట్ ను విజయవంతం చేయాల్సిందిగా కోరారు అంతేకాకుండా ముఖ్యంగా యువకులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు తప్పనిసరి అని అంతేకాకుండా స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు కూడా దొరికే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు.ఎస్కేల శ్రీనివాస్.అందుగుల నాగేష్.కానుగంటి సురేష్. గోడిసెల వెంకటేష్.భర్తీపూర్ సర్పంచ్ సంగం సాగర్. క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| బోడ మమత | - | జగిత్యాల | - | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| కోన.నరసింహారావు | - | మధిర రూరల్ | - | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | - | ఎర్రుపాలెం | - | 8142196692 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| భుక్య శ్రీను | - | బోనకల్ | - | 86881020885 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| పి.పండు | - | చేవేళ్ల | - | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | - | జిల్లేడు, చౌదరిగూడ | - | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | - | రాజేంద్రనగర్ | - | 9666603538 |


## కొడంగల్లో పట్నం నరేందర్ రెడ్డి ఆదేశానుసారం నిరసన



కొడంగల్, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 23:కొడంగల్ నియోజకవర్గ శాసన సభ్యులు పట్నం నరేంద్ర రెడ్డి ఆదేశానుసారం మండల లోని తండాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, పార్లమెంట్ లో కేంద్ర మంత్రివర్యులు రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల రిజర్వేషన్ పెంపుదలపై ఎటువంటి ప్రతిపాదనలు రానే రాలేదని. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి బిల్లు కేంద్ర ప్రభుత్వానికి అందించలేదని పార్లమెంట్ సాక్షిగా లికేంద్ర మంత్రి బిశ్వేశ్వర్ తాడులి పార్లమెంట్లో సమాధానం ఇవ్వడం అపహాస్యం అని. భారత పార్లమెంటరీ వ్యవస్థ కించపరిచే విధంగా మాట్లాడడం, తెలంగాణలోని గిరిజనుల మనోభావాలు దెబ్బ తీయడం జరిగింది. గిరిజన రిజర్వేషన్ కోసం తెలంగాణ లిరాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులుశ్రీమతి సత్యవతి రాథోడ్ లి రెండుసార్లు లికేంద్ర హోం శాఖ అమాత్యులు అమిత్ షాలికు పంపించడం జరిగింది. ఆ లేఖను లికేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు అర్జున్ ముండా ఆమోదించడం కూడా జరిగింది. మళ్లీ ఇదే కేంద్ర మంత్రివర్యులు మాకు ఎలాంటి రిజర్వేషన్ గురించి రాలేదు అని పార్లమెంట్లో చెప్పడం గిరిజనులకు అవమానించడం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కోడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో కే శంకర్ నాయక్ సర్పంచ్ తాలూకా మహిళా అధ్యక్షురాలు అను భాయ్ టి టి ఐ రాము నాయక్ గారు సేవాలాల్ సంఘం అధ్యక్షులు దేశ నాయక్ గారు ఉప సర్పంచ్ శంకర్ నాయక్ సర్పంచ్ గోవింద నాయక్ శీను నాయక్ గారు పాండు నాయక్ గోపాల్ నాయక్ గారు బంజారా మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



శేరిలింగంపల్లి, ప్రజా పాలన– మార్చి 18 : కొండాపూర్ డివిజన్ పరిధిలోని స్మశాన వాటికలను అభివృద్ధి పరిచి, దహన కార్యక్రమాల సమయంలో అవసరమైన వసతులకు గానూ ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతున్నదని అన్నారు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ .ప్రేమ్ నగర్ స్మశాన వాటికకు లో రేపు జరుపుకొనే పెద్దల పండుగ అయిన షబ్ ఎ బారత్ పండుగకు అవసరమైన ఏర్పాట్లను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పరిశీలించటం జరిగింది.పీజేఆర్ నగర్, అంజయ్య నగర్, మార్తాండ్ నగర్, ప్రేమ్ నగర్ లలో గల స్మశాన వాటికలలో చెయ్యవలసిన అభివృద్ధి పనులు గూర్చి ఇప్పటికే ఎమ్మెల్యే గాంధీ దృష్టికి, అధికారులు దృష్టికి తీసుకోని వెళ్ళటం జరిగిందని, త్వరితగతిన పనులను మొదలుపెట్టి, అన్ని రకాల సదుపాయాలతో, మోడరన్ స్మశాన వాటికలగా రూపు దిద్దటానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఉస్మాన్, మఖ్బుల్ చిచ్చా, సయ్యద్ అమీనుద్దీన్, జాఫర్, హర్షద్, పాషా భాయ్, అస్మాద్, జహీర్ మూల్ సాబ్, వాజీద్, మాగదుమ్ భాయ్, అబ్దుల్ కరీం తదితరులు ఉన్నారు.

## సామాన్యుడికి అందుబాటులో లేని వినోదం

**ఆర్ఆర్ఆర్ కి భారీగా పెరిగిన టిక్కెట్ల ధరలు**

**మధిరలో బాల్కనీ టిక్కెట్టు ధర 230**




మధిరమార్చి 23 ప్రజా పాలనప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సామాన్యుడికి అందుబాటులో లేని వినోదం మధిర సినిమా థియేటర్లు కొత్తగా రిలీజ్ అవుతున్న రాజమౌళి దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ రామ్ చరణ్ నటించిన ఆర్ఆర్ఆర్ ఈ నెల 25న విడుదలవుతోంది. ఈ సినిమా మధిర మూడు థియేటర్లో కూడా విడుదల అవుతుంది. అయితే ఈ సినిమాకి రాష్ట్ర ప్రభుత్వం టిక్కెట్ల ధరల పెంచే అవకాశం ఇవ్వటంతో మధిరలో బాల్కనీ టికెట్ ధర 230 రూపాయలుగా నిర్ణయించారు. అదేవిధంగా ఫస్ట్ క్లాస్ 180 రూపాయలు సెకండ్ క్లాస్ 100 రూపాయలుగా నిర్ణయించారు. సాధారణంగా మధిరలో ఇప్పటి వరకు బాల్కనీ వంద రూపాయలు ఫస్ట్ క్లాస్ 80 రూపాయలు సెకండ్ క్లాస్ 50 రూపాయలు ఉంది. వీటి ధరలు భారీ స్థాయిలో పెంచడంతో సామాన్యుడికి వినోదం అందుబాటులోకి లేకుండా పోయింది.

## నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణి కుంట్లప్రవీణ్**



బెల్లంపల్లి మార్చి 23 ప్రజా పాలన ప్రతినిధి: ఊర పోచమ్మ దయవల్ల బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణి కుంట్ల ప్రవీణ్ అన్నారు.బుధవారం నాడు బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు గాంధీనగర్ లో నూతనంగా ప్రతిష్టాపన చేసిన" ఊర పోచమ్మ "విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహ ప్రతిష్టాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఊర పోచమ్మ" దయవల్ల బెల్లంపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆనందంగా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ తో పాటు స్థానిక కౌన్సిలర్ బండి ప్రభాకర్, చింటూ, గేటు శ్రీనివాస్, గాజన వేణి గజేందర్ , పరిష రవీశ్వర్, వేద పండితులు, మహిళలు, తదితర నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గాజనవేన బసవయ్య పేరున ఆయన కుమారులు రాజేందర్, గజేందర్ వేణు, లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డ్ గాంధీనగర్,గొల్లగూడెంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయం విగ్రహ యంత్ర ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని దర్శించుకున్న లిమంచిర్యాల జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ శ్రీ రేణికుంట్ల ప్రవీణ్‌లి అన్న గారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మలుపు

'చరిత్రహీనులు' నవలను చాలా ఆసక్తిగా చదివాను. అది చదువుతుంటే ఆ పాత్రలు, ఆ సంఘటనలు, ఆ కథలో లీనమయ్యేవాడిని. ఆ సమాజంలో, ఆ కథలో, ఆ పాత్రలతో నేనుకూడా ఉన్నట్టు భావన కలిగేది. తీరికగా వారం రోజులపాటు మళ్ళీ మళ్ళీ చదివాను. ఏదో ఆదర్శ ప్రపంచంలో ఆదర్శపాత్రల మధ్య మరో రూపంలో, మరో సమాజంలో జీవిస్తున్నట్టు అనిపించేది. నేను ఉండాల్సిన సమాజం అది. ఇలాంటి సమాజంలో జీవించాలి అని అనిపించేది. 'శ్రీకాంత్' 'చరిత్రహీనులు' నవలలు బాగా అశాంతికి గురి చేశాయి. స్త్రీల పాత్రలు ఎంతో ఉదాత్తంగా ఉండేవి. నేను స్త్రీ పాత్రలను ఉదాత్తంగా చిత్రించడానికి బీడీలు చేసే మహిళల మధ్య జీవించడం, శరత్‌బాబు, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటివారి రచనల్లో మహిళల పాత్రలు బలమైన ప్రభావం వేయడం ప్రధాన కారణం అనుకుంటాను.

ఈత నులకతో అల్లిన మంచంలో ఒరిగి చదువుతూ చదువుతూ ఆ లోకంలో విహరించేవాడిని. చిన్నమ్మ వంట చేసి ఇల్లంతా సర్ది బీడీలు చేసేది. చిన్నాన్న అప్పటికే ఇంటిముందు ఒక గదిమేరకు సిమెంటుతో డాబా వేశాడు. ఇంటిముందు చల్లని వేపచెట్టు దానికొమ్మలు డాబామీదికి వంగి ఉండేవి. ఆ డాబామీదికి వెళ్ళి వేప పుల్లలను తెంచుకొని పళ్ళు తోముకునేది. ఆ డాబామీంచి రెండు కిలోమీటర్ల దూరం నుండి జగిత్యాల, కోరుట్ల రూట్లో వెళ్ళే ఎర్రబస్సులు కనిపించేవి. ఎర్రబస్సు కనపడగానే డ్రైవర్‌కు తమ్ముళ్ళు నమస్తే పెట్టేవారు. అంత పెద్ద బస్సును ఒక్కడు నడపడం ఆశ్చర్యంగా ఉండేది.

అనుములు, మక్కలు కలిపి ఉడికించి ఎల్లిగడ్డతో తాలింపు వేసి, కాస్త కారంపొడి చల్లితే అవి గుడాలు. అవి కల్లు అంచుకు చేసేది చిన్నమ్మ.

చిన్నాన్న ఇంటిలో పెంచుకున్న కోడిని కోసినప్పుడు పూరీలు, గారెలు, కల్లు గుడాలు తప్పకుండా ఉండేవి. మా వెంకటాపురం చిన్నాన్న, చిన్నమ్మల ద్వారా స్థిరమైన గ్రామీణ జీవితం ఎలా ఉంటుందో తెలిసింది. జాప్తాపురం వెళ్ళినప్పుడు ఒకట్రెండు రోజులే ఉండి పెరట్లవెంట తిరిగేవాళ్ళం తప్ప మొత్తం ఊరు పెద్దగా తెలిసేది కాదు. వెంకటాపురంలో ఊరికి పడమర గుట్టమీద వెంకటేశ్వర ఆలయం ఉంటుంది. అక్కడ ఒక పెద్ద మర్రి చెట్టు, రావిచెట్టు.

వెంకటేశ్వరస్వామి గుడికి కోరుట్లనుండి, వెంకటాపురం నుండి ఆ గుట్టకు ఆవలిపక్కన ఉన్న మాదాపూర్ నుండి, ఇటువైపు ఉన్న మోహన్‌రావుపేట నుండి వచ్చేవారు. కోడినో, మేకనో కోసుకొని ఒకరోజు సాయంత్రం దాకా బోజనాలు చేసి ఇంటికి వెళ్ళేవారు. ఏడాదికోసారి జాతర జరిగేది. రథం తిరిగేది. ఆ సందర్భంలో కూడా అప్పుడప్పుడు ఆ వూరికి వెళ్ళేవాళ్ళం.

నేను ఊరికే ఉండలేక మోతుకు ఆకులు తెంపుకొచ్చేవాడిని. చిన్నమ్మ ఇంటి నుంచి వెంకటేశ్వర స్వామి గుట్టదాక బోలెడు మోతుకు చెట్లు, మోతుకు ఆకులు తెంపి విస్తర్లు కుట్టేవాళ్ళం. పచ్చని విస్తట్లో భోజనం చేయడం అదొక గొప్ప అనుభూతి.

అలా కొద్దిరోజులు వెంకటాపురంలో ఉండి జగిత్యాలకు వచ్చిన తర్వాత రోజూ జిల్లా శాఖా గ్రంథాలయానికి వెళ్ళడం పత్రికలు, పుస్తకాలు చదవడం, ఆర్ఎస్ఎస్ శాఖ నిర్వహించడం, కొంతసేపు బీడీలు చేయడం, కొంతసేపు స్నేహితులతో తిరగడం, కొంతసేపు ఆర్ఎస్ఎస్‌కి రమ్మని మిత్రులను, యువకులను సమీకరించడంలాంటి కార్యక్రమాలతో పొద్దు గడిచేది.

వేసవి సెలవుల్లో చాలామంది మిత్రుల పెళ్ళిల్లు జరిగాయి. మే నెల, 1967లో మ్యానపురి రాజనర్సయ్య పెళ్ళి, పైడిమడుగు రాజిరెడ్డి పెళ్ళి, జి.ఆర్. నర్సయ్య కూతురు గంగాదేవి పెళ్లిల్లకు హాజరయ్యాను.

గంగాదేవి వాళ్ళాయన వడ్లగుంట వాసుదేవ్ సైంటిస్టుగా రిటైర్ అయ్యారు. గంగాదేవి మరిది వాసుదేవ్ తమ్ముడు వడ్లగుంట లక్ష్మీపతి కాకతీయ యూనివర్శిటీ రిజిస్ట్రార్‌గా రిటైర్ అయ్యారు. గంగాదేవి ఆడబిడ్డ ధనలక్ష్మి ఉస్మానియా యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ధనలక్ష్మి భర్త ఎం. సుధాకర్ ఉస్మానియాలో ఫిలాసఫీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# వీరులకు మరణం లేదు..

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(ప్రజాపాలన)విప్లవ వీర కిశోరాలు కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల 91 వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ సీపీఐ కార్యాలయంలోఅఖిలభారత యువజన సమాఖ్య(ఏ ఐ ఎస్ ఎఫ్)ఖిల భారత విద్యారి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్)ఆధ్వర్యంలో భగత్సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రావులపల్లి రాంప్రసాద్ వచ్చి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కర పాలన అంతం కోసం,భరత గడ్డకు స్వేచ్ఛ స్వతంత్రం కోసం నూనూగు మీసాల వయసులోనే కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లు తిరుగుబావుట ఎగరవేసి విప్లవ మార్గంలో ఉరి తాళ్ళను సైతం ఎగతాళి చేస్తూ చిరునవ్వుతో తమ ప్రాణాలను తృణప్రాయంగా ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినదిస్తూ వారు చేసిన త్యాగం భరత గడ్డ ఎన్నటికి మరిచిపోదని కొనియాడారు.ఆనాటి వీరుల త్యాగాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించి అమరుల త్యాగాలను కించపరిచే విధంగా వక్రీకరిస్తున్నారని ధ్వజమెత్తారు.నేటి పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న మత చాందస వాద విధానాలు,సామ్రాజ్యవాద దోపిడీ పాలసీపై తిరుగుబాటు చేసేందుకు భగత్ సింగ్ త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఇంట్లో ఒక భగత్ సింగై అంతరాల వ్యవస్థను ధ్వంసం చేస్తూ సమాజం మార్పు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మళ్ల వెంకటేశ్వరరావు,సీపీఐ పట్టణ కార్యదర్శి అకోజు సునిల్ కుమార్,.ఏఐటీయూసి పట్టణ కార్యదర్శి బల్లా సాయి కుమార్.ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు దానియేలు ప్రదిప్ .జాడి వెంకట్.ఎస్కె ఖాదర్. వెంకట్రావు.గుడుపల్లి ప్రభు కుమార్. కోవాలి నాగరాజు. హైజాక్.ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు వంకాపాటి తిరుపతి రావు.కొల్లిపాక శివ.ప్రకాష్. ప్రేమ్. తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను తనిఖీ చేసిన ఆందోల్ పంచాయతీ రాజ్ డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్



హైదరాబాద్ 23 మార్చి ప్రజాపాలన: ప్రగతిలో ఉన్న పలు అభివృద్ధి పనులను తనిఖీ చేసిన ఆందోల్ డివిజన్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలు పనులను బుధవారం నాడు తనిఖీ చేశారు.నాణ్యత ప్రమాణాలు పాటించాలని సకాలంలో పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ లను ఆదేశించారు. రూర్బన్ పథకం కింద మంజూరైన నారాయణ్ ఖేడ్ జుక్కల్ శివారు లోని సమావేశ మందిరం, ఆక్సిజన్ పార్క్ , ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా మంజూరైన మోర్గి రోడ్ మరియు బ్రిడ్జి, ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సిమెంట్ రోడ్లు తదితర పనులను తనిఖీ చేశారు. నారాయణ్ ఖేడ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.కొండయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్.రాకేశ్ కుమార్ సంబంధిత కాంట్రాక్టర్ లు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, వటగ్యాస్. ధరలు వెంటనే తగ్గించాలి

**సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.బ్రహ్మనందం**




నస్పూర్, మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి : పెంచిన పెట్రోల్, డీజిల్, వటగ్యాస్. ధరలు వెంటనే తగ్గించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టీ యూ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.బ్రహ్మనందం డిమాండ్ చేశారు. బుధవారం శ్రీరాంపూర్ లో కాంట్రాక్టు కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రకాల నిత్య అవసర సరుకుల ధరలు పెంచుతూ పేద ప్రజల పైన పెనుభారం మోపుతున్నారు. పార్లమెంటులో బిజెపి ఎంపీల సంఖ్య అధికంగా ఉండడంతో ఇష్టారాజ్యంగా చట్టాలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పెట్రోల్ డీజిల్ ధరలు పెద్ద మొత్తంలో పెంచడం వల్ల అనివార్యంగా ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు పెరగడం వల్ల ప్రజలు కనీసం ఒక్క పూట కూడా తిండి తిన లేని దౌర్భాగ్య పరిస్థితి భారతదేశనికి వస్తుందని తెలిపారు. ఇప్పటికే అన్ని రకాల ధరలు విపరీతంగా పెరిగి కొనుగోలుశక్తి పడిపోయి సంవత్సరానికి 25 లక్షల మంది ఆకలితో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న వనరులన్నీ పెట్టుబడిదారులకు అప్పజెప్పి అన్ని రకాల వస్తువుల ధరలు పెంచి పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. పెంచిన వంట గ్యాస్, పెట్రోలు, డీజిల్, నిత్యవసర సరుకుల ధరలు తగ్గే వరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, వెంకన్న ,పున్నం, సుధాకర్, రాంబాబు స్వామి, శ్రీను, జ్యోతి, కవిత, శారద, సత్యక్క , మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువత, ముందుకు నడవాలి




నస్పూర్, మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి : భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు యువత ముందుకు నడవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి తిరుపతి అన్నారు. బుధవారం నస్పూర్ మండల కేంద్రంలోని సింగరేణి ప్రభుత్వ సెంకండరీ పాఠశాలలో భగత్ సింగ్ 91 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు. మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అనే నినాదంతో బ్రిటిష్ వారిపై దండయాత్ర చేసిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అన్నారు. భగత్ సింగ్ అంచనా ప్రకారం గాంధీకి సామ్రాజ్యవాదం పట్ల వ్యతిరేకత కంటే విప్లవం పట్ల భయమే ఎక్కువ. హేతువాదీ,నాస్తికుడూ అయిన భగత్ సింగ్ లాగా మతవాదానికి గాంధీ వ్యతిరేకి కాడు. అలాంటి గాంధీనే సహించలేక హత్య గావించిన వారి వారసులు నేడు అధికారంలో వున్నారని అన్నారు. భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ,శ్రీకాంత్, విష్ణు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొగాకు యాదగిరి 9వ వర్ధంతి




మంచిర్యాల టౌన్, మార్చి 23, ప్రజాపాలన: పొగాకు యాదగిరి 9వ వర్ధంతి బుదవారం రోజున మంచిర్యాల జిల్లా హైటెక్ సిటీ లో గల తెలంగాణ బీసీ జాగృతి కార్యాలయంలో కీ"శే" పొగాకు యాదగిరి 9వ వర్ధంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బిసి బిడ్డ మంచిర్యాల వాసి అయినటువంటి పొగాకు యాదగిరి ఎమ్మెల్సీగా మంచిర్యాల జిల్లాలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఆ మహనీయునికి యావత్ బీసీ సమాజం పక్షాన ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి జాగృతి పట్టణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, యువ జాగృతి అధ్యక్షులు మాచర్ల సదానందం, సహాయ కార్యదర్శి బది శ్రీనివాస్, గుమ్మల సుదర్శన్, సీనియర్ నాయకులు సల్ల విజయ కుమార్, ముచ్చ కుర్తి భూమేష్ , బిట్రగుంట రాంబాబు, మామిడాల ప్రకాష్, మామిడాల సాయి, తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్పస్వామి ఆలయ సేవకులు వెచ్చ జగన్ గురుస్వామికి సన్మానం



వైరా ప్రజాపాలన ప్రతినిధి :రవీంద్రభారతిలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ శ్రీ అయ్యప్పస్వామి సేవాభి ఐక్య వేదిక ఆధ్వర్యంలోరాష్ట్రంలో పలు జిల్లాల అయ్యప్పస్వామి ఆలయ సేవకులకు సన్మాన కార్యక్రమంలో చేపట్టారు.వైరా మండల వాసి శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ వ్యవస్థాపకులు వెచ్చ జగన్ గురుస్వామి సన్మానం తోపాటు అవార్డు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరా చార్య మహా సంస్థన పీఠాధీశ్వరులు. రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్. బ్రహ్మ శ్రీ డా చంద్రమౌళి గురుస్వామి. శ్రీశ్రీశ్రీ బ్రహ్మ శ్రీ వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.గొప్ప దైవనామ స్మరణతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు ఉండి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూన్న వెచ్చ జగన్ గురుస్వామినీ సన్మానించడం చాలా అరుదైన గౌరవం దక్కిందని గారెపల్లి శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు మండల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## దామా రామలింగయ్యకు నివాళి అర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



మధిర మార్చి 23 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో టిడిపి వృద్ధ నాయకులు స్వర్గీయ దామా రామలింగయ్య సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులతూ కలిసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారుఈ కార్యక్రమంలో మధిర మండల టీడీపీ అధ్యక్షులు మార్నీడు పుల్లరావు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మైనీడి జగన్ మోహన్ రావు నాయకులు మేడా వెంకటేశ్వర రావు వనామా వెంకటేశ్వరరావు తదితరులు.

## టిఆర్ఎస్ ఎస్టీసెల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



మధిర మార్చి 23 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు టిఆర్ఎస్ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలోలిఅంబేద్కర్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టిఆర్ఎస్ నాయకులు.కేంద్ర ప్రభుత్వం ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు నుండి 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ పార్టీ ఎస్టీసెల్ విభాగం ఆధ్వర్యంలో మరియు టిఆర్ఎస్ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను అంబేద్కర్ సెంటర్లో ఈరోజు దగ్ధం చేశారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్టీల రిజర్వేషన్ విషయంలో తాత్సారం చేస్తూ ఎస్సీ ఎస్టీల ను మోసం చేస్తుందని 6% రిజర్వేషన్ నుండి 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు కనుమూరు వెంకటేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తా రు నాగేశ్వరరావు, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు గూగుల్ కృష్ణ, మాజీ జెడ్పిటిసి మూడ్ ప్రియాంక , 9వ వార్డు కౌన్సిలర్ ధీరావత్ మాధవి ,పళ్ళ పోతుల ప్రసాదరావు మేందెం వెంకన్న టిఆర్ఎస్ మధిర నియోజకవర్గ అధ్యక్షులు కోన నరేందర్ రెడ్డి, జేవీ రెడ్డి ఆళ్ల నాగబాబు గద్దల రాజా గద్దల నాని భూక్య చంద్రం వెంకటాపురం సర్పంచ్ ధీరావత్ లక్ష్మి సఫా వత్ హనుమానాయక్ కొంగర రవి గాలిబ్ పాషా,కురెస్ జేవీ రెడ్డి. వేల్పుల శివ, మేడిశెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## దంపతులను ఆశీర్వదించిన జడ్పీటీసీ ప్రమీల



తల్లాడ, మార్చి 23 (ప్రజా పాలన న్యూస్): లితల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామానికి చెందిన తాళ్లూరి రవీంద్ర నిశ్చితార్థ వేడుక వైరాలోని ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ జడ్పీటీసీ సభ్యురాలు దిరిశాల ప్రమీల, దాసురావు దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తాళ్లూరి రవీంద్ర దంపతులు పాల్గొన్నారు.లి




## మహేశ్ తో సినిమా 'ఆర్ ఆర్ ఆర్'ను మించి ఉంటుంది!



ప్రపంచమంతా ఇప్పుడు 'ఆర్ ఆర్ ఆర్' కోసం ఎంతో ఆసక్తితో .. ఆతృతతో ఎదురుచూస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమాను ఈ నెల 25వ తేదీన విడుదల చేయనున్నారు. దాంతో ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. ఇంతవరకూ రాజమౌళి తెరకెక్కిస్తూ వచ్చిన సినిమాలకీ .. ఈ సినిమాకి తేడా ఉంది. ఈ సినిమాతో మొదటిసారిగా చరిత్రను .. మల్టీ స్టారర్ ను ఆయన టచ్ చేశారు. అందువలన ఈ సినిమాతో మరింత రిస్క్ తీసుకోవలసి వచ్చింది. రాజమౌళి ఎప్పటికప్పుడు కొత్త జోనర్ ను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నారు. 'యమదొంగ' సినిమాతో ఫాంటసీని టచ్ చేసిన ఆయన ఆ తరువాత 'బాహుబలి' సినిమాతో జానపదాలను గుర్తుకు చేశారు. 'ఈగ' సినిమాలో తెరపై హీరో కనిపించకపోయినా కథ మొత్తం ఉన్నాడనే ఫీల్ ను కలిగిస్తూ అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తూ ఆ సినిమాను సంచలనాత్మక చిత్రాల జాబితాలో చేర్చారు. ఇక ఇప్పుడు ఒక కాలంలో జరిగిన చరిత్రకు కాల్పనికతను జోడించి 'ఆర్ ఆర్ ఆర్'ను ప్రేక్షకుల ముందుకు తీసుకుని వస్తున్నారు. ఈ సినిమా తరువాత ఆయన మహేశ్ బాబుతో కలిసి సెట్స్ పైకి వెళ్లనున్నారు. మహేశ్ బాబుతో రాజమౌళి సినిమా అంటే అది చిన్న సినిమా అని అనుకోలేం. ఏ జోనర్లో ఉండొచ్చుననే ఆలోచన మాత్రమే కలుగుతుంది. మహేశ్ బాబును ఆయన ఎలా చూపించనున్నారు? అనే ఆసక్తి పెరుగుతుంది. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాలో బాలకృష్ణ కూడా ఒక కీలకమైన పాత్రను చేయనున్నట్టుగా వార్తలు వచ్చాయి. మరికొంతమంది ఇది మల్టీ స్టారర్ అంటూ రాస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజా ఇంటర్వ్యూలో రాజమౌళి ఈ విషయంలో క్లారిటీ ఇచ్చారు. మహేశ్ బాబుతో సినిమా చేయనున్న మాట వాస్తవం. ఆయనతో ఒక మంచి లైన్ అనుకున్నాము. ఆ లైన్ కి పూర్తి కథా రూపాన్ని ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఇది మల్టీ స్టారర్ కాదు .. ఇందులో మహేశ్ బాబు తప్ప వేరే హీరోలు ఎవరూ ఉండరు. మహేశ్ బాబు సోలో హీరోగా చేసే సినిమా ఇది. ఒక్క మాటలో చెప్పాలంటే మహేశ్ బాబుతో చేయనున్న సినిమా 'బాహుబలి' .. 'ఆర్ ఆర్ ఆర్' కంటే కూడా పెద్దది. ఈ సినిమా కథా పరిధి ఎక్కువగా ఉంటుంది. దానిని ఆ స్థాయిలోనే చూపించవలసి ఉంటుంది" అని చెప్పుకొచ్చారు.

## రామారావు ఆన్ డ్యూటీ" నుంచి బిగ్ అనౌన్సమెంట్ వచ్చేసింది.!




టాలీవుడ్ మోస్ట్ లవబుల్ హీరోస్ లో ఒకరైన మాస్ మహారాజ రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లలో నూతన దర్శకుడు శరత్ మందవతో తెరకెక్కిస్తున్న సాలిడ్ ఎంటర్టైనర్ "రామారావు ఆన్ డ్యూటీ". మరి ఈ సినిమా నుంచి మేకర్స్ ఎప్పటికప్పుడు క్రేజీ అనౌన్సమెంట్స్ మరియు అప్డేట్స్ ఇస్తూ వస్తున్న మేకర్స్ రీసెంట్ గా ఇచ్చిన టీజర్ కి భారీ రెస్పాన్స్ రాగా నిన్న మరో మాసివ్ అనౌన్సమెంట్ ఇస్తున్నట్టుగా ప్రకటించారు. మరి ఇప్పుడు దీనిని కూడా రివీల్ చేశారు. మరి దీని ప్రకారం అయితే ఈ సినిమా రిలీజ్ డేట్ ని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ రానున్న జూన్ 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టుగా క్రేజీ అనౌన్స్మెంట్ చేశారు. ఇక ఈ సినిమాలో రవితేజ సరసన దివ్యాన్షా కౌశిక్ హీరోయిన్ గా నటిస్తుండగా సామ్ సి ఎస్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే ఎస్ ఎల్ వి ఎంటర్టైన్మెంట్స్ మరియు రవితేజ ఫిలిమ్స్ బ్యానర్ వారు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.

## స్నేహితుడ్ని సర్ ప్రైజ్ చేసిన నాగార్జున!




అక్కినేని నాగార్జున చాలా రేర్ గానే బయట జరిగే ఈవెంట్లకు హాజరవుతుంటారు. భార్య అమల.. కుటుంబ సభ్యులు నిర్వహించే ఛారిటీ పనులు.. ఇతర సెలబ్రేషన్స్ లో మాత్రమే నాగార్జున కనిపిస్తుంటారు. ఇంకా బాగా కావాల్సిన వ్యక్తులైతే ఆ వేడుకలకు హాజరుఅవుతుంటారు. తాజాగా అలాంటి సందర్భమే నిన్నటి రోజున చోటు చేసుకుంది. అక్కినేని ఫ్యామిలి ఫ్రెండ్.. నాగార్జునకు సన్నిహితుడైన శ్రీధర కుమారుడి అభిశ్రీ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం రాత్రి హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు నాగార్జున సైతం హాజరై అభిశ్రీకి బర్డ్ డే విషెన్ తెలియజేసారు. అక్కడి హంగామా చూస్తే సెలబ్రేషన్స్ భారీ ఎత్తునే జరిగినట్లు తెలుస్తోంది. కింగ్ నాగార్జున బ్లాక్ టీషర్ట్ మ్యాచింగ్ జీన్స్ ధరించారు. బ్లాక్ కారులోంచి నాగార్జున దిగిన వెంటనే శ్రీధర్ కింగ్ కి వెల్కమ్ చెప్పి లోపలికి ఆహ్వానించారు. అనంతరం నాగార్జున శ్రీధర్ కుటుంబ సభ్యుల తో కొంత సమయం గడిపారు. ఆ ఈవెంట్ కి సంబంధించిన కొన్ని ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇది నిజంగా చాలా రేర్ మూవ్ మెంట్. ఇలాంటి ఈవెంట్లకు సెలబ్రిటీలు హాజరైతే కొన్ని రకాల ఇబ్బందులు తప్పవు. కానీ తప్పని పరిస్థితుల్లో హాజరవ్వాల్సిన పరిస్థితులు కొన్ని ఉంటాయి. ఆ కారణంగా నాగార్జున స్నేహితుడు కుమారుడి బర్డ్ డే కోసం హాజరైనట్లు తెలుస్తోంది. కింగ్ నాగార్జున బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. 'వైల్డ్ డాగ్' తర్వాత ఇటీవలే 'బంగార్రాజు'తో మరో కమర్షియల్ సక్సెస్ ని ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో 'ది ఘోస్ట్' అనే థ్రిల్లర్ చిత్రంలో నటిస్తున్నారు. దుబాయ్ లో షూటింగ్ ప్రారంభమైంది. ఇప్పటికే అక్కడ లోకేషన్లకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. దుబాయ్ లోని మండే ఎండల నడుమ 'ఘోస్ట్' చిత్రీకరణ జరుపుతున్నారు. కొత్త ప్రాజెక్ట్ లకు సంబంధించి నాగార్జున ఖాళీ సమయంలో చర్చలు జరుపుతున్నారు. కొత్త ట్యాలెంట్ ని ఎంకరేజ్ చేయాలన చూస్తున్నారు. ఇమేజ్ ని బట్టి ఇన్నోవేటివ్ స్క్రిప్ట్ ల్ని నాగార్జున ఇతర హీరోలకు రిఫర్ చేస్తున్నట్లు సమాచారం. అటు కుమారుడు అఖిల్ సినిమాలపైనే ఓ కన్నేసి పని చేస్తున్నారు. ప్రస్తుతం అఖిల్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో 'ఏజెంట్' లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విషయంలో నూ నాగార్జున ప్రత్యేక శ్రద్ద తీసుకుని సూరికి తరుచూ టచ్ లో ఉంటున్నారుట.

## చనిపోయిన తర్వాత నెం.1 దక్కించుకున్న సూపర్ స్టార్



కన్నడ సినిమాల బడ్జెట్ మరియు మార్కెట్ పరిది చిన్నది. పాతిక కోట్ల బడ్జెట్ ను భారీ బడ్జెట్ సినిమా అని.. 50 కోట్ల బడ్జెట్ సినిమా ను మహా బడ్జెట్ సినిమా అంటూ ఉంటారు. కాని అక్కడ రికార్డులు అన్ని చెరిపేసేలా కేజీఎఫ్ సినిమా ను భారీ బడ్జెట్ తో తెరకెక్కించి.. కన్నడ సినీ పరిశ్రమ ఎప్పుడు చూడని వందల కోట్ల వసూళ్లను కేజీఎఫ్ చిత్రం తో దర్శకుడు ప్రశాంత్ నీల్ మరియు హీరో యశ్ లు చూపించడం జరిగింది. కన్నడ సినీ చరిత్రలో వసూళ్ల విషయంలో కేజీఎఫ్ సినిమా నెం.1 అనడంలో సందేహం లేదు. ఆ నెం.1 స్థానంను కేజీఎఫ్ 2 ఆక్రమించుకుని.. నెం.2 గా కేజీఎఫ్ మొదటి పార్ట్ నిలుస్తుందని అంతా భావించారు. కాని అనూహ్యంగా లెక్కలు మారిపోయాయి. కేజీఎఫ్ 2 రాక ముందే నెం.1 హోదాను కేజీఎఫ్ మొదటి పార్ట్ కోల్పోయింది. ఇప్పుడు కేజీఎఫ్ నెం.2 గా ఉంది. కేజీఎఫ్ 2 వస్తే అది కాస్త నెం.3 కి పోయే అవకాశాలు లేకపోలేదు అంటున్నారు. దివంగత సూపర్ స్టార్ పునీత్ రాజ్ కుమార్ నటించిన జేమ్స్ సినిమా కారణంగానే కేజీఎఫ్ లెక్కలు తప్పాయి. పునీత్ రాజ్ కుమార్ చివరి సినిమా అవ్వడంతో పాటు జనాల్లో విపరీతమైన ఆసక్తిని జేమ్స్ క్రియేట్ చేయడం లో సక్సెస్ అయ్యింది. కనుక జేమ్స్ సినిమాకు భారీ వసూళ్లు నమోదు అయ్యాయి. కర్ణాటకలో గతంలో కేజీఎఫ్ సాధించిన వసూళ్లకు మరింత అదనంగా పునీత్ రాజ్ కుమార్ జేమ్స్ చిత్రంతో వసూళ్లు నమోదు చేసినట్లుగా సమాచారం అందుతోంది. పునీత్ చనిపోక ముందే జేమ్స్ సినిమా దాదాపుగా పూర్తి అయ్యింది. ఆ సినిమా ను విడుదల చేయడం కోసం శివ రాజ్ కుమార్ తో పాటు పలువురు కన్నడ సినీ ప్రముఖులు రంగంలోకి దిగారు. ఇటీవల పునీత్ మొదటి జయంతి సందర్బంగా భారీ ఎత్తున సినిమా ను విడుదల చేశారు. రాష్ట్రం మొత్తం ఒక పండుగ వాతావరణం కనిపించింది. గతంలో ఎప్పుడు ఏ సినిమా కు ఈ స్థాయి రిలీజ్ దక్కలేదు అంటూ ప్రతి ఒక్కరు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు. కేజీఎఫ్ సినిమా రికార్డు ను బద్దలు కొట్టి కేవలం నాలుగు రోజుల్లోన జేమ్స్ సినిమా ఏకంగా 100 కోట్ల వసూళ్లను నమోదు చేసింది. ఈ రికార్డు ను కేజీఎఫ్ 2 బ్రేక్ చేస్తుందా అనేది చూడాలి. పాన్ ఇండియా లెవల్ లో కాకుండా కర్ణాటక పరిధిలో కేజీఎఫ్ 2 సినిమా జేమ్స్ రికార్డు ను బద్దలు కొట్టడం కాస్త కష్టం కావచ్చు అంటూ టాక్ వినిపిస్తుంది. మొత్తానికి పునీత్ రాజ్ కుమార్ చనిపోయిన తర్వాత నెం. 1 స్థానం దక్కించుకోవడం పట్ల ఆయన అభిమానులు కన్నీటితో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 'అవతార్-2' ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్!




జేమ్స్ కామరూన్ విజువల్ వండర్ అవతార్-2 రిలీజ్ కోసం వరల్డ్ వైడ్ గా అభిమానులు ఎంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారో చెప్పాల్సిన పనిలేదు. అవతార్ లో పండోరా గ్రహాన్ని సృష్టించిన కామెరూన్ అవతార్-2 తో మరో కొత్త ప్రపంచంలోకే తీసుకెళ్లబోతున్నారు. అండర్ వాటర్ బ్యాక్ డ్రాప్ విజువల్ ట్రీట్ గా అలరించనుంది. అవతార్ ని మించి అవతార్ -2 ఉండబోతుంది? అన్న అంచనాలు భారీ ఎత్తున ఉన్నాయి. ఈ ఏడాది డిసెంబర్ 16న ప్రపంచ వ్యాప్తంగా అవతార్-2 రిలీజ్ కాబోతుంది. దీంతో సినిమా ప్రమోషన్ ని వరల్డ్ వైడ్ గా పెద్ద ఎత్తున ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. తాజాగా ఈ విజువల్ ట్రీట్ ట్రైలర్ తేదీ ఫిక్సైనట్లు సమాచారం. మే 6వ తేదిన అవతార్-2 ట్రైలర్ ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. వాస్తవానికి ట్రైలర్ ఇప్పటికే రిలీజ్ చేయాల్సి ఉంది. కోవిడ్ కారణంగా అన్ని పనుల్ని వాయిదా వేసారు. వివిధ వేరియేంట్ల రూపంలో కరోనా విరుచుకుపడటంతో ప్రచారం సహా మిగతా పనుల్లో జాప్యం జరుగుతోంది. తాజాగా కరోనా తగ్గుముఖం పట్టడంతో ప్రచారం పనుల్ని ట్రైలర్ ఆవిష్కరణతో మొదలు పెడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో అవతార్ ఫ్యాన్స్ ట్రైలర్ రిలీజ్ కోసం ఆసక్తిగా ఎదురు చూసే సమయం అసన్నమైనట్లే కనిపిస్తోంది. మరో 45 రోజుల్లో ట్రైలర్ ట్రీట్ మార్కెట్లో షురూ కానుందని తెలుస్తోంది. ఇటీవలే అవతార్ కపుల్స్ జేక్ సల్లీ-నేతిరి ఫ్యామిలీ నిర్మాతలు పరిచయం చేసారు. నలుగురు పిల్లలు కల్గిన జంటగా అవతార్ ఫ్యామిలీ తెరపై కనిపించనుంది. అందులో ఓ కుర్రాడిని స్పైడర్ గా పరిచయం చేసారు. అంటే అవతార్ -2లో కపుల్స్ పాత్రతలతో పాటు వాళ్లకి సంబంధించిన పిల్లలు..బంధువుల పాత్రల్ని సైతం ఎంతో అద్భుతంగా తీర్చి దిద్ది ఉంటారనే తెలుస్తుంది. అండర్ వాటర్ ఈ ఫ్యామిలీ ప్రత్యర్థులతో చేసే పోరాటాలు హైలైట్ గా ఉంటాయని ఊహించొచ్చు. ఇప్పటికే అవతార్-2. అవతార్ -3 భాగాలకు సంబంధించిన షూటింగ్ మొత్తం పూర్తయింది. మరో రెండు భాగాలు అవతార్ 4-5 పార్టుల గానూ ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఒక్కో భాగానికి 1900 కోట్ల బడ్జెట్ కేటాయించి తెరకెక్కిస్తున్నారు. అంటే మొత్తం నాలుగు అవతార్ ఫ్రాంచైజీలకు కలిపి 11300 కోట్లు ఖర్చు అవుతుంది. అవతార్ ఫ్రాంచైజీ నుంచి వచ్చే సినిమాలన్నీ రెండేళ్ల గ్యాప్ లో ఒక్కొక్కటిగా రిలీజ్ అవుతాయి. వాస్తవానికి అవతార్-2 ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కోవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎట్టకేలకు 2022లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ తర్వాత 2024..26..28 సంవత్సరాల్లో మిగతా భాగాలు రిలీజ్ అవుతాయి.

## సర్కారు వారి పాట" పై ఇంట్రెస్టింగ్ రూమర్స్.!




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అవైటెడ్ సినిమా "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. ఈ సినిమా మొదలైనప్పుడు నుంచి కూడా భారీ అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రాన్ని దర్శకుడు పరశురామ్ పెట్ల దర్శకత్వం వహిస్తున్నారు. మరి ఇదిలా ఉండగా ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు సాంగ్స్ అయితే ఆల్రెడీ భారీ రెస్పాన్స్ తో అందరి ప్లే లిస్ట్ ని రూల్ చేస్తుండగా మరికొన్ని ఆసక్తికరమైన గాసిప్స్ ఈ చిత్రంపై వినిపిస్తున్నాయి. ఈ చిత్రం నుంచి రానున్న రోజుల్లో మరికొన్ని ఆసక్తికరమైన అప్డేట్స్ రానున్నాయట. బహుశా ఉగాది పండుగకు మంచి ట్రీట్ ప్లాన్ చేస్తుండగా ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకకు సంబంధించి కూడా ఆసక్తికరమైన ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీని ప్రకారం అయితే నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ వస్తారని కూడా వినిపిస్తున్నాయి. మరి ఇందులో ఎంతవరకు నిజముందో తెలియాల్సి ఉంది. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ మరియు 14 రీల్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989